

శనివారం, 07 జూన్ 2025

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

పేజీలు 11

## రాప్తాడు నియోజకవర్గంలో పరిటాల బ్రాండ్

# శాశ్వతంగా ఉండేలా చేస్తాం

- మార్కెట్ యార్డ్ కమిటీ ప్రమాణస్వీకారోత్సవంలో ఎమ్మెల్యే పరిటాల సునీత
- కక్కలపల్లి టమోటా మార్కెట్‌లో అట్టహాసంగా ప్రమాణస్వీకారోత్సవం
- రాప్తాడు నుంచి భారీ ఊరేగింపుతో ఎంపీ పార్థసారథి, ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్‌కు ఆహ్వానం
- త్వరలోనే రాప్తాడుకు వ్యవసాయ మార్కెట్ యార్డు తీసుకొస్తాం.. పరిటాల సునీత



**రాప్తాడు మేజర్ న్యూస్ :** రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధిలో పరిటాల అనే బ్రాండ్ శాశ్వతంగా ఉండేలా పని చేస్తామని ఎమ్మెల్యేపరిటాల సునీత అన్నారు. రాప్తాడు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ తో పాటు ఇతర కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం శుక్రవారం అట్టహాసంగా సాగింది. ఈ కార్యక్రమానికి వచ్చిన హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కే పార్థసారథి, ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ కు టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. భారీ గజమాలలు వేసి తమ అభిమానం చాటుకున్నారు. అనంతరం అక్కడి నుంచి భారీ ఊరేగింపుగా కక్కలపల్లి టమోటా మార్కెట్ వరకు వచ్చారు. అనంతరం ప్రమాణస్వీకారోత్సవం పండుగ వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమానికి వేలాదిమంది కూటమి నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ నూతన మార్కెట్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రాప్తాడు నియోజకవర్గంలో విస్తృతంగా పంట సాగు ఉందని.. అయితే ఎంత ఖర్చు పెట్టి పంటలు సాగు చేసినా సరైన గిట్టుబాటు ధరలు లేక రైతులు నష్టపోతుంటారన్నారు. ఇలాంటి సమయంలో మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులు చొరవ తీసుకుని రైతులకు సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. మార్కెట్ యార్డ్ కార్యాలయంలో కూర్చుని ఉండకుండా నిరంతరం హార్టీకల్చర్, వ్యవసాయశాఖ అధికారులను సమన్వయం చేసుకుని గ్రామాల్లో పర్యటించాలన్నారు. ఏప్రాంతంలో ఎక్కువగా ఏ పంట సాగు చేస్తున్నారో అక్కడ దిగుబడులు ఇతర ప్రాంతాలకు ఎలా తరలించాలన్నది సూచనలు, సలహాలు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. మీకు ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారం ఎప్పటికీ ఉంటుందని.. రైతుల కోసం పని చేయాలని శ్రీరాం సూచించారు. మరోవైపు పరిటాల సునీత మాట్లాడుతూ పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఇప్పుడు మార్కెట్ యార్డ్ కమిటీలో స్థానం దక్కిన ప్రతి ఒక్కరూ ఆ పదవులకు వన్నె తెచ్చే విధంగా పని చేయాలన్నారు. గతంలో ఎక్కువ మంది పోటీ ఉండటం వలన చివరి వరకు కమిటీ ఏర్పాటు కాలేదని.. చివర్లో పదవులు

మిగతా 2లో

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో

# ద్విచక్ర వాహనం చోరీ

- ఆవేదన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు..
- పట్టించుకోని అధికార యంత్రాంగం..
- కొనసాగుతున్న చోరీల పరంపర..
- అడ్డుకట్ట వేయలేని సెక్యూరిటీ సిబ్బంది..




**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చోరీల పరంపర కొనసాగుతోంది. శుక్రవారం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఎక్సరే విభాగంలో విధులు నిర్వహిస్తున్న నాగేశ్వరరావు అనే ఉద్యోగి ద్విచక్ర వాహనాన్ని గుర్తుతెలియని దుండగులు ఎత్తుకెళ్లిన సంఘటన చోటు చేసుకుంది. దీంతో సదరు ఉద్యోగి తీవ్ర కన్నీటి పర్యంతమవుతున్నాడు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని కాలిన రోగుల వైద్య చికిత్స కేంద్రం వెనుక వైపు ఉన్న ఖాళీ స్థలంలో తన ద్విచక్ర వాహనాన్ని తాను నిలిపి ఉంచానని తెలిపారు. తన ద్విచక్ర వాహనం ఏపీ 21 ఏ జెడ్ 9299 నెంబరు గల వాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారని బాధితుడు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చోరీల పరంపర కొనసాగుతున్న పెద్ద ఎత్తున చోరీలు జరుగుతున్న అప్రమత్తం కావాల్సిన అధికార యంత్రాంగం పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ద్విచక్ర వాహనాల చోరీ రోజువారి తంతుగా మారింది. అడ్డుకట్ట వేయాల్సిన సెక్యూరిటీ సిబ్బంది కనీసం వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఆసుపత్రికి వచ్చే రోగులతో పాటుగా, ఉద్యోగులు సిబ్బంది నిత్యం తమ వస్తువులకు రక్షణ లేకుండా పోయిందంటూ తీవ్ర ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ

మిగతా 2లో

# యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా.!

- అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవడంలో అధికారుల నిర్లక్ష్యం....!
- రవాణాను అడ్డుకున్న నిదనవాడ గ్రామస్థులు

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలం వ్యాప్తంగా అక్రమ ఇసుక రవాణా యదేచ్ఛగా కొనసాగుతుంది. అయితే అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తుండటంతో నిదనవాడ గ్రామస్థులు,పలు గ్రామాల రైతులు అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్నారు. వివరాలోకి వస్తే శింగనమల మండల నిదనవాడ సమీపంలోని పెన్నానది నుండి ప్రతిరోజు వందలాది ట్రాక్టర్లు,టిప్పర్లతో యదేచ్ఛగా అక్రమంగా ఇసుక రవాణా చేపడుతున్నారు. మండలంలో అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలని పలు గ్రామాల రైతులు అధికారులకు వినతిపత్రం అందించిన ఏటువంటి ప్రయోజనం లేకపోవడంతో చివరకు చేసేదేమి లేక రైతులు అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్నారు. నిదనవాడ గ్రామం వద్ద పెన్నానదిలో ఇసుకను తోడుతున్న జేసీబీని ట్రాక్టర్లని టిప్పర్లని అడ్డుకుని నిలిపివేశారు.ఒక నిదనవాడ గ్రామంలోనే కాదుతరిమెల, రాచేపల్లి, జలాలపురం, చీలేపల్లి, పెరవలి, పోతురాజుకాలువ తదితర ప్రాంతాల నుంచి అక్రమంగా ఇసుక తరలిపోతున్నదని వెంటనే



సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని రైతన్నలు కోరుతున్నారు.ఈ సందర్భంగా పలువురు రైతన్నలు మాట్లాడుతూ ఇలాగే అక్రమ ఇసుక రవాణా చేపడితే తమ బోరు బావుల్లో నీరు అంత ఎండిపోయి తమ పంట పొలాలు ఎండిపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలని రైతన్నలు వేడుకుంటున్నారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ నిర్మాణానికి

# ఎమ్మెల్యే భూమిపూజ..

**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** బుక్కపట్నం చెరువు ప్రక్కన శుక్రవారం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ నిర్మాణానికి పూజ నిర్వహించారు. మండల కేంద్రమైన బుక్కపట్నంలో వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణానికి మండలానికి చెందిన వీరబ్రహ్మణ సంఘం ప్రతినిధులు ఏర్పాట్లు చేయగా, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, భూమి పూజా కార్యక్రమంలో పాల్గొని ఆలయ నిర్మాణానికి ప్రభుత్వంతో పాటు తన వంతు సహకారం అందిస్తానని వీరబ్రహ్మేంద్రస్వామి మానవాళికి కాల జ్ఞానంతో భవిష్యత్తులో జరగబోయేది ముందే గ్రహించి మనకు గొప్ప వరాన్ని అందించారని. ఈరోజు ప్రపంచంలో ఎటువంటి వింతలు జరిగిన అది బ్రహ్మంగారు తన దివ్యదృష్టితో ఆనాడే తెలియజేశారని మనం చెప్పుకుంటూ ఉంటాం. అలాంటి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణం లో భాగంగా భూమి పూజ కార్యక్రమంలో నన్ను భాగ్య స్వామి చేసినందుకు ఎంతో ఆనందాన్ని



ఇస్తుందని. బుక్కపట్నం మండలంలోని విశ్వబ్రాహ్మణులకు ఇక్కడ నిర్మించే ఆలయం మంచి వాతావరణంలో ఏర్పాటు అవుతుందని, ఆలయ నిర్మాణానికి అవసరమైన సహాయ సహకారాలు తమ వైపు నుంచి ఎప్పుడూ ఉంటాయని ఎమ్మెల్యే పల్లె సుందర రెడ్డి, పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, మండల కన్వీనర్ మల్లీ రెడ్డి, మాజీ ఎంపీపీ బాలు, మాజీ సర్పంచ్ యశోద తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం

అమడగూరు , మేజర్ న్యూస్ :వ్యవసాయ రంగంలో అధిక మోతాదు లో ఉపయోగించే ఎరు వులు, పురుగు మందులకు స్వస్థి చెప్పి, పంటల సాగు లో రైతులు వైవిధ్య తను ప్రోత్సహిం చాలని కృషి విజ్ఞాన కేంద్రం రెడ్డిపల్లి ఐ ఐ ఓ ఆర్ శాస్త్రవేత్తలు డాక్టర్ మాధవి, డాక్టర్ దూరయ్ మురుగన్, ఆమడగూరు మండల రైతులకు వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం సంద ర్భంగా తెలియజే శారు. మహమ్మా దాబాద్, తుమ్మల గ్రామాలలో ఈ కార్య క్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశం లోని ఏడు వందల జిల్లాల్లో రెండు వేల కంటే ఎక్కువగా శాస్త్రీయ బృందాలు గ్రామాలలో పర్యటించి నూతన సాంకేతికత, కేంద్ర రాష్ట్ర వ్యవసా య పథకాల పై సమాచారం, నూతన పద్ధతులు, వంగడాల విషయాలు, డ్రోన్ స్ప్రేయింగ్ తదితర అంశాల పై పాల్గొం టున్నారని తెలిపారు. పంటల సాగు లో అనువైన విత్తనాలు, రకాలు వాతావరణ పరిస్థితుల్లో తీసుకో వాల్సిన జాగ్రత్తలు, సలహాలు సూచనలు పాటిం చడం తక్కువ మందుల పిచికారీ తదితర అంశాలు అధిక దిగుబడుల పై ఆధార పడి ఉంటాయి అన్నారు. ప్రతి పంట సాగుకు ముందు పచ్చి రొట్ట ఎరువులు వేయడం ద్వారా భూసారం పెరుగు తుందని తెలియ జేశారు. అనంతరం భూసార పరీక్ష పత్రాలను పంపిణీ చేశారు. అలాగే ఈ కార్యక్రమంలో భాగంగా రైతుల అభిప్రాయాలను వారు వ్యవసాయంలో ఎదుర్కొంటున్న సమస్యలను వాటి నివారణ చర్యల గురించి చర్చించారు. అలాగే వివిధ రంగాల్లో కేంద్ర ప్రభుత్వం వచ్చే సబ్సిడీ పథకాల గురించి వివరించారు. అలాగే విలువ ఆధా రిత ఉత్పత్తుల గురిం చి వివరించారు. ఈ కార్యక్రమాన్ని మే 29 నుంచి జూన్ 12 వరకు గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో ప్రతి రోజు నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాస్త్ర వేత్తలు డాక్టర్ మాధ వి, డాక్టర్ దూరయ్ మురుగన్, ఆమడ గూరు మండల వ్యవసాయ అధికారి ఐ. వెంకటరమణా చారి, రైతు సేవా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ వసతి గృహాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

### - ప్రభుత్వ వసతి గృహాలలో సన్న బియ్యం పంపిణీ చేయాలి
### - తహసిల్దార్ కార్యాలయంలో పిడిఎస్యు నాయకుల వినతి



చిలమత్తూరు మేజర్ న్యూస్: -అద్దె భవనాలలో నడుపుతున్న ప్రభుత్వ ఎస్సీ బీసీ వసతి గృహాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని హాస్టల్లో సన్నబియ్యం పంపిణీ చేయాలని శుక్రవారం చిలమత్తూరు తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ నేలకోటప్ప కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పి డి ఎస్ యు విద్యార్థి సంఘం జిల్లా కమిటీ సభ్యులు సాయిరాం మాట్లాడుతూ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని హాస్టల్ విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని. హాస్టల్ విద్యార్థులకు సన్నబియ్యాన్ని పంపిణీ చేయాలని నిత్యవసర ధరలు కనుగొనగా హాస్టల్ విద్యార్థులకు మెస్.కాస్మోటిక్ చార్జీలను పెంచాలని అదేవిధంగా హిందూపురం పట్టణంలో అద్దె భవనాల్లో నడుపుతున్న ఎస్సీ బీసీ గర్ల్స్ హాస్టల్స్ ను సొంత భవనాలను లేకపోవడం వల్ల విద్యార్థినిలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు కనుక వీరికి సొంత భవనాలు ఏర్పాటు చేసి విద్యార్థినులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అలాగే ఖాళీగా ఉన్న హాస్టల్ వార్డెన్ పోస్టులను భర్తీ చేయాలని వార్డెన్లు స్థానికంగా ఉండే విధంగా చూడాలని పిడిఎస్యు సంఘంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని విద్యాశాఖ అధికారులను కోరుతున్నాము. ఈ సమస్యలు పరిష్కారం చేయకపోతే రాబోవు రోజులలో పెద్ద ఎత్తున హాస్టల్ విద్యార్థులతో కలిసి వారి సమస్యలు పరిష్కారానికి పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పిడిఎస్యు విద్యార్థి సంఘం జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అధిక పాయింట్లు వేసుకున్న ఉపాధ్యాయుడుపై చర్యలు తీసుకోవాలి : ఏపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గౌని పాతిరెడ్డి

అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : ప్రస్తుతం జరుగుతున్న పాఠశాల సహాయకుల ( ఫిజికల్ సైన్స్) బదిలీల్లో ప్రస్తుతం ఉన్న సీనియారిటీ లిస్టులో 38వ నెంబర్ ఉపాధ్యాయులు సీ.రాఘవేంద్ర ప్రస్తుతం కళ్యాణదుర్గం మండలం తిమ్మసముద్రం ఎంపీయూపీ పాఠశాలలో పనిచేస్తున్నారు. రీఅపోర్షన్ లో అతని పోస్ట్ పోవడం జరిగింది. ప్రస్తుత స్టేషన్లో 2023 నుండి 2025 వరకు పనిచేశాడు. అంతకు మునుపు స్టేషన్లో 2017 నుంచి 2023 వరకు పనిచేశాడు. ఆ విధంగా అతను ప్రీవియస్ స్టేషన్ పాయింట్లు వాడుకున్నా 17.5055 రావాలి. కానీ అతను 8 సంవత్సరాలు పనిచేసినట్లు 24 పాయింట్లు వేసుకున్నాడు. ఈ విషయం గ్రీవెన్స్ సమయంలో మండల విద్యాశాఖ అధికారి కి తెలియజేయగా మేడం డిఈఓ ఆఫీస్ కి వెళ్లి సదరు ఉపాధ్యాయునికి 24 పాయింట్లు తొలగించి 17.5055 మా పాయింట్లు వేయించడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గౌని పాతిరెడ్డి అన్నారు. కానీ తర్వాత అతను డీఈఓ ఆఫీస్ లో తన పలుకుబడిన ఉపయోగించుకుని 24 పాయింట్లు వేసుకుని ప్రస్తుతం కౌన్సిలింగ్లో సీనియర్లకు అన్యాయం చేస్తూ మంచి ప్లేస్ ( జడ్పీహెచ్ఎస్ కాలువపల్లి) కోరుకోవడం జరిగింది. కావున అధిక పాయింట్లు వేసుకున్న అతని మీద శాఖాపరమైన విచారణ చేపట్టి వారిపై తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలానే జిల్లాలో మరి కొంతమంది ఉపాధ్యాయులు ప్రీవియస్ స్టేషన్ పాయింట్లు ఎక్కువగా వేసుకోవడం జరిగింది. అలాంటి వారిపైన కూడా విచారణ చేపట్టి వారిపై కూడా తగు చర్యలు తీసుకోవాలని గౌని పాతిరెడ్డి కోరారు.

# రాప్తాడు నియోజకవర్గంలో పరిటాల బ్రాండ్ శాశ్వతంగా ఉండేలా చేస్తాం

మొదటి పేజీ తరువాయి

ఇచ్చినా.. సమయం తక్కువగా ఉండటం వలన సరిగా పని చేయలేకపోయారన్నారు. ఇప్పుడు మీకు నాలుగేళ్ల సమయం ఉంటుందని.. కచ్చితంగా రైతులకు ఉపయోగపడే విధంగా పని చేయాలన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో విస్తృతంగా పంటలు సాగు ఉన్న నేపథ్యంలో ప్రత్యేకంగా మార్కెట్ యార్డ్ అవసరం అన్నారు. గొందిరెడ్డిపల్లి దగ్గర 30ఎకరాల స్థలం ఉందని.. ఇప్పటికే కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లామన్నారు. కచ్చితంగా త్వరలోనే మార్కెట్ యార్డు వస్తుందని..అప్పటి వరకు రాప్తాడులో కార్యాలయం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నూతన కమిటీ సభ్యులంతా నిరంతరం రైతులు పండిస్తున్న పంటలను పరిశీలించాలని.. వారు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు వచ్చేలా చూడాలన్నారు.ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశాలు నిర్వహించి.. రైతులకు ఏం కావాలన్నది తమ దృష్టికి తీసుకొస్తే.. కచ్చితంగా వాటిని ఎంపీ సాయంతో ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. గతంలో ఫ్యాక్షన్ ప్రాంతంగా ఉన్న రాప్తాడుకు ఓ వైపు హంద్రీనీవా, మరోవైపు పీఏబిఆర్ నీరు తీసుకొచ్చి రైతులు పంటలు పండించుకునే విధంగా చేశామన్నారు. ఇప్పుడు రాప్తాడు వ్యవసాయంలో అగ్రగామిగా ఉందని రానున్న రోజుల్లో ఇంకా అభివృద్ధి పనులు చేయాల్సి ఉందని.. పరిటాల అనే బ్రాండ్ గుర్తుండేలా పనులు ఉంటాయని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు. మరోవైపు ప్రమాణస్వీకారం అనంతరం ఛైర్మన్ సుధాకర్ చౌదరి, ఇతర కమిటీ సభ్యులు మాట్లాడుతూ పరిటాల కుటుంబాన్ని తమ జీవితంలో మర్చిపోమని... రైతుల కోసం శక్తివంచన లేకుండా పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల కన్వీనర్లు తెదేపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ద్విచక్ర వాహనం చోరీ

మొదటి పేజీ తరువాయి

సర్వజన ఆసుపత్రిలో చోరీల వ్యవహారం నిత్యం నృత్యంగా మారిన నేపథ్యంలో ఎప్పటికప్పుడు కట్టడి చేయాల్సిన అధికార యంత్రాంగం తీవ్ర నిర్లక్ష్యం చేస్తుండడం సెక్యూరిటీ సిబ్బంది వాటిని నివారించడంలో పూర్తిగా వైఫల్యం చెందారంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### సెక్యూరిటీ ఏజెన్సీకి ప్రతినెల 25 లక్షల బిల్లు

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అత్యంత పకడ్బందీగా సెక్యూరిటీ వ్యవహారం ఉండాల్సిన నేపథ్యంలో కనీసం చోరీలు జరుగుతున్న వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. గత కొన్ని రోజులుగా పెద్ద ఎత్తున ద్విచక్ర వాహనాలు, సెల్ఫోన్, వాహనాలకు సంబంధించిన సామాగ్రిని ఎత్తుకెళ్లడం ఇక్కడ రోజువారి తంతుగా మారింది. సెక్యూరిటీ ఏజెన్సీకి ప్రతినెల 25 లక్షల మేర డబ్బులు చెల్లిస్తున్న ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందంటూ విమర్శిస్తున్నారు. కనీసం వాటిని కట్టడి చేయాల్సిన బాధ్యత కూడా లేకుండా వ్యవహారం మరింత దారుణంగా మారింది అటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా తగిన చొరవతో చోరీల పరంపరను ఆపాలని కోరుతున్నారు.

## త్యాగానికి ప్రతీక.. బక్రీద్

### - బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: పేదల పట్ల జాలి, దయ కలిగి ఉండడమే బక్రీద్ పండుగ ఇచ్చే సందేశమని వైఎస్ఆర్సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని పేర్కొన్నారు. శనివారం బక్రీద్ నేపథ్యంలో ముస్లింలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. బక్రీద్ పర్వదినం రోజున ఖుర్బానీ ఇచ్చే ముస్లింలకు ఎంతో పుణ్యఫలం లభిస్తుందన్నారు. ఈ పండుగ త్యాగనిరతికి ప్రతీక అని, ఇతరుల పట్ల ప్రతి ఒక్కరూ సోదరభావం చూపాలని పేర్కొన్నారు. త్యాగం మనిషిని ఉన్నతుడిని చేస్తుందని, దైవ పరీక్షలో కట్టుకున్న భార్యను వదిలి, కన్నకొడుకు ప్రాణాలను బలిచ్చేందుకు సిద్ధపడిన మహనీయుడి త్యాగానికి గుర్తుగా ముస్లింలు బక్రీద్ పర్వదినాన్ని జరుపుకుంటారని పేర్కొన్నారు. దైవ ప్రసన్నం కోసం తనకిష్టమైన ఎలాంటి వస్తువునైనా త్యాగం చేయాలని 'ఖుర్బాని' సంప్రదాయం ప్రతి యేటా గుర్తు చేస్తుందని తెలిపారు. ప్రజలందరికీ అల్లాహ్ ఆశీస్సులు ఉండాలని అనంత వెంకటరామిరెడ్డి ఆకాంక్షించారు.

## ఏఐఎస్ఎఫ్‌లో చేరిక



హిందూపురం మేజర్ న్యూస్: మాజీ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు చంద్రశేఖర్ ఏఐఎస్ఎఫ్ లో చేరారు. ఈ సందర్భంగా శుక్రవారం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహామూర్తి కండువాతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా చంద్ర శేఖర్ మాట్లాడుతూ భవిష్యత్తు రాబోయే రోజుల్లో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి, ఏఐఎస్ఎఫ్ సంఘం బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా మాజీ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు విజయ్, భరత్, తిప్పేష్, రఘు, శ్రీనివాస్ ,హరీష్ ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘంలో చేరాడం జరిగింది.

# కరోనా పట్ల ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి...

### - మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రోహిత్



శింగనమల, మేజర్ న్యూస్ : కరోనా వైరస్ కోవిడ్ 19 పట్ల ప్రజలందరు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రోహిత్ తెలియజేశారు.శింగనమల మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్యకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత మూడు,నాలుగు సంత్సరాల క్రితం మనం వినిన కోవిడ్ 19 కరోనా వైరస్ ఇప్పుడు తిరిగి విన్పిస్తోందని దీనిపట్ల ప్రజలందరు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు.ఇప్పుడు తిరిగి కరోనా కోవిడ్ 19 పేరు వింటున్నామని అందులోను ఉమ్మడి అనంతపురం జిల్లాలో పాతూరులో ఓ గర్భిణి మహిళకు కరోనా పాజిటివ్ రావడం బాధకరమని తెలియజేశారు. కోవిడ్ 19 శ్వాసకోశ వైరస్‌లు దగ్గు, జ్వరం, చలి, తలనొప్పి, గొంతు నొప్పి, ముక్కు కారడం లేదా మూసుకుపోవడం, తుమ్ములు, ఛాతీలో అసౌకర్యం, ఆకలి తగ్గడం, వాంతులు, విరేచనాలు, అలసట,కండరాలు లేదా శరీర నొప్పులు, రుచి లేదా వాసన కోల్పోవడం, బలహీనత మరియు గురక వంటి అనేక రకాల లక్షణాలు కనిపిస్తాయని తెలియజేశారు. ఇలాంటి లక్షణాలు కన్పించినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్య పరీక్షలు చేయించుకుని నిర్ధారించు కోవాలని సూచించడం జరిగింది. ఇప్పుడు కరోనా వైరస్ కోవిడ్ 19 వ్యాధికి శింగనమల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందించే లాగా రాష్ట్ర ప్రభుత్వం, శింగనమల ఏమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆధ్వర్యంలో తగు చర్యలు చేపట్టామని తెలిపారు. ఇప్పటికే కరోనా వైరస్ ను నివారించే పరికరాలు, మందులు, శానిటైజర్స్, మాస్కులు అందుబాటు లోకి తీసుకొచ్చినట్లు తెలియజేశారు.

## మండల వ్యాప్తంగా రాయితీ వేరుశనగ విత్తన పంపిణీ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఖరీఫ్ లో సాగు చేసే రైతులకు ప్రభుత్వం 40 శాతం రాయితీతో నాణ్యమైన వేరుశనగ విత్తనాన్ని పంపిణీ చేస్తోందని, రాయితీ విత్తనాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శుభకర్ తెలిపారు. శుక్రవారం వ్యవసాయ అధికారి స్థానిక తెదేపా నాయకులతో కలిసి రాకెట్ల, పెద్ద కౌకుంట్ల రైతు సేవా కేంద్రాల్లో రాయితీ వేరుశనగ విత్తన పంపిణీ లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏవో శుభకర్ మాట్లాడుతూ మండలానికి 1700 క్వింటాళ్లు వేరుశెనగ విత్తనాన్ని కేటాయించినట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా అన్ని రైతు సేవా కేంద్రాల్లో విత్తన వేరుశనగ అందుబాటులో ఉందని, అవసరమైన రైతులు రైతు సేవా కేంద్రాలను సంప్రదించి తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈఓ రామ్మూర్తి, తెదేపా నాయకులు నెట్టెం రామ్మోహన్, ఎం ప్రసాద్, తమ్మినేని సిసింద్రీ, నర్రా రామన్న, బోయ వెంకటేశులు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కిశోర వికాసంపై అవగాహన



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలోని గుత్తి ప్రాజెక్ట్ సిడిపిఓ భారతి ఆదేశాలు మేరకు గుంతకల్లు 2 వ సెక్టార్ పరిధిలోని మస్తాన్ పేట, పెంచి కొట్టాల ఏ డబ్ల్యు సి సెక్షన్ 11 కిషోర్ వికాసం కార్యక్రమంలో భాగంగా శారీరక వ్యాయమం క్రీడలు మరియు ఆటల ప్రాముఖ్యత పై అవగాహన కల్పించారు. వ్యక్తి గత పరిశుభ్రత, గుడ్ బ్యాడ్ టచ్ గురుంచి యోగ పై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిషోరి బాలికలు, తల్లులు, ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్ప, ఎ ఎన్ ఎమ్ ఎం పద్మ ఉలిగమ్మ, మహిళా పోలీసు లక్ష్మీదేవి, సచియా ఏ డబ్ల్యు డబ్ల్యు లు నాగమణి, సుభాషిని, జూలీ కుమారి, శ్రీదేవి ఏ డబ్ల్యూహెచ్ లు ఆశలు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన అనిల్ కుమార్



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో నూతన తహసిల్దార్ గా బి అనిల్ కుమార్ శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. బెలుగుప్ప మండలంలో ఇదివరకు తహసిల్దార్ గా పనిచేస్తున్న సి షర్మిల కళ్యాణ దుర్గం ఆర్డిఓ కార్యాలయముకు బదిలీ పై వెళ్లినట్లు తెలిపారు. పదవి బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 14 రెవెన్యూ గ్రామాలలో ఐదు గ్రామాల్లో ఇప్పటికే రీ సర్వే పూర్తి అయిందని, దుద్దేకుంట గ్రామంలో రీ సర్వే జరుగుతుందని, తొందరలోనే పూర్తి అవుతుందన్నారు. మండల వ్యాప్తంగా రేషన్ షాపుల్లో 71 శాతం రేషన్ (6వ తేదీ శుక్రవారం వరకు) అందించినట్లు తెలిపారు. అలాగే వృద్ధులకు ఇంటి వద్దకే రేషన్ అందిస్తామని తెలిపారు. నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ కు కార్యాలయం సిబ్బంది పూలమాల వేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996 బ్యాచ్ కి చెందిన విద్యార్థులు తమ తోటి మిత్రుడు హనుమంత రెడ్డి అప్పుల బాధతో ఏప్రిల్ 3వ తేదీ ఆత్మహత్య చేసుకోవడంతో తోటి మిత్రులు బాలాజీ, శివయ్య, హరినాథ్, గంగాధర్ రెడ్డి, ప్రకాష్, తిప్పే స్వామి, శైలజ, ఉమామహేశ్వరి, వీరందరూ మిత్రుని కుటుంబానికి 22 వేల రూపాయలు ఆర్థిక సాయంను భార్య సువర్ణకు అందజేసి, అనంతరం మిత్రుని కుటుంబంను పరామర్శించారు.

## పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో పరిశుభ్రత చర్యలో భాగంగా చెత్తాచెదా రంతో పాటు పారిశుద్ధ్యం పనులు చేసే క్రమంలో పారిశుద్ధ్య కార్మికులు తమ ఆరోగ్యం పట్ల తరచూ జాగ్రత్తలు తీసుకోవాలని, అందులో భాగంగానే పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వైద్యాధికారి డాక్టర్ వినీత, పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ తెలిపారు. శుక్రవారం స్థానిక మేజర్ గ్రామపంచాయతీలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పారిశుద్ధ కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ వినీత ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు బిపి, షుగర్, రక్తహీనత పరీక్షించి, బాధితులకు అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్మికులకు కంటి పరీక్షలతో పాటు స్కిన్ ఎలర్జీ పరిశీలించారు. కార్మికులు పారిశుద్ధం పనుల్లో భాగంగా అవసరమైన జాగ్రత్తలు పాటించాలని, తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్ వినీత సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ లు శమంతకమణి, మమత, ఏఎన్ఎం సుభాషిని, ఆశా కార్యకర్తలు, పారిశుద్ధ్య కార్మికులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు 111వ జయంతి

### బీటీ పక్కీరప్ప భవన్ నందు ఘన నివాళులు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలోని బిటి పకీరప్ప భవన్ నందు కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావుకు సిపిఐ పార్టీ బృందం మరియు ఏఐటియుసి రైతు సంఘం ప్రజానాట్యమండలి సభ్యులు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య ఆహ్వానితులుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ బి గోవింద్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం వీరభద్ర స్వామి, నియోజకవర్గ సహాయ కార్యదర్శిబి మహేష్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కుల్లాయప్ప మాట్లాడుతూ బెనారస్ విశ్వవిద్యాలయంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శాఖ ఉండేది. అక్కడ గోల్వాల్కర్ ఉపాధ్యాయుడిగా బాధ్యతలు నిర్వర్తించేవారు. తన కనీసావసరాలను తీర్చేందుకు అవసరమైన వస్తువులను మాత్రమే ఉంచుకుని మిగిలిన వాటిన్నంటినీ పార్టీకే అప్పగించిన నికార్సయిన కమ్యూనిస్టు చంద్ర రాజేశ్వరరావు. ఈ కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్ సిపిఐ రూరల్ కార్యదర్శి రాము రాయల్, సిపిఐ రూరల్ సహాయ కార్యదర్శి రామాంజనేయులు యాదవ్, ఏఐటియుసి మండల అధ్యక్ష కార్యదర్శులు తలారిసురేష్, ఈశ్వరయ్య, రైతు సంఘం నాయకులు ఉమర్ భాషా, ప్రజారాటమండలి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ప్రసాదు పుల్లయ్య, సిపిఐ శాఖ కార్యదర్శి లు డైమండ్ నూర్, మల్లయ్య చితాంబరము నాగేంద్ర, బాలకిట్ట వసీం, సిపిఐ సీనియర్ నాయకులు చల్లా నాగేంద్ర తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

## రైతులకు వేరుశెనగ విత్తనాలు పంపిణీ



**విడపనకల్, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో శుక్రవారం వ్యవసాయ గోడౌన్ నందు మండల వ్యవసాయ అధికారి పెన్నయ్య ఆధ్వర్యంలో వేరుశెనగ విత్తన పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రైతులకు 40 శాతం సబ్సిడీతో వేరుశెనగ విత్తనాలు పంపిణీ జరుగుతుందని 30 కేజీల బస్తాకు సబ్సిడీ పోగా 1674 రూపాయలు రైతు చెల్లించాలని తెలిపారు. ఏవో తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమంతు, సినిమా రామాంజనేయులు, వ్యవసాయ సిబ్బంది వివిఎ మల్లీశ్వరి, అబ్దుల్ కరీం తదితరులు పాల్గొన్నారు.

## పాల్తూరు గ్రామంలో శాస్త్రవేత్తలు పర్యటన



**విడపనకల్, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పాల్తూరు గ్రామంలో శుక్రవారం ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యా లయం, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల బృందం పర్యటించారు. వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధాన శాస్త్రవేత్త శారద, బాలాజీ నాయక్ లు వేరుశెనగ, మిరప, కంది, వరి మొదలగు పంటల గుర్చి వాటిలోని వచ్చే చీడపీడల గుర్చి నీటి యాజమాన్య పద్ధతులు గుర్చి రైతులకు అవగాహన కల్పించారు. విత్తనాల నాణ్యత, డ్రోన్ ద్వారా మందులు పిచికారి మొదలగు అంశాల గుర్చి రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి పెన్నయ్య, ఎన్ఎస్ రాజు, తదితర శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో యోగా తరగతులు

**విడపనకల్, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో అంగన్వాడి కేంద్రం-9 నందు శుక్రవారం ఐసిడిఎస్ సిడిపిఓ బి.ఎన్ శ్రీదేవి ఆధ్వర్యంలో కిషోరి వికాసం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా శారీరక వ్యాయామం, క్రీడలు, ఆటలు ప్రాముఖ్యత గూర్చి కిశోర బాలికలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కిషోర బాలికలందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. కిశోర బాలికలకు ఆయాలకు యోగ తరగతులు పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రీ స్కూల్ పిల్లలకు పిపిఎన్, పిపిటు బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ ఎల్లమ్మ, సూపర్వైజర్లు ఉమారాణి, హసీనా, అంగన్ వాడి కార్యకర్త కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా చాంద్ బాషా



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండలం లైన్స్ క్లబ్ నూతన కమిటీ శుక్రవారం కనేకల్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రైతు డిపో చాంద్ భాష, ఉపాధ్యక్షులుగా చంద్రశేఖర్ గుప్తా, హనుమాపురం, నరేంద్ర, ప్రధాన కార్యదర్శిగా క్రాసింగ్ ఆదినారాయణ, సంయుక్త కార్యదర్శిగా మాల్యం అశోక్ కుమార్, ట్రెజరర్ గా గోపాల్, సంయుక్త ట్రెజరర్ గా షేక్ హుస్సేన్ లను ఎన్నుకున్నారు. క్లబ్ మెంబర్షిప్ చైర్మన్ ఆనందరాజు కోఆర్డినేటర్ గా మహేష్ బాబు, చైర్ పర్సన్ హనుమాపురం బాబు, మార్కెటింగ్ కమ్యూనికేషన్ బిటి రమేష్, క్లబ్ అడ్మిట్ అడ్మినిస్ట్రేషన్ మాల్యం శరణప్ప గౌడ, క్లబ్ డైరెక్టర్లు సర్మాస్ ఖాన్, సురేష్, డాక్టర్ రంగయ్య, రామాంజి, మాబు సాబ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు చాంద్ భాషా మాట్లాడుతూ ఇంత పెద్ద బాధ్యతను నా మీద అప్ప చెప్పినందుకు లైన్స్ క్లబ్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సమాజ సేవ చేసేందుకు వివిధ రంగాల్లోనూ అందరిని ఆదుకునేందుకు తమ వంతు సయ శక్తుల కృషి చేస్తానన్నారు.

## కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను

### కలిసిన పురం, బిజెపి మాజీ టౌన్ అధ్యక్షులు



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం పాలసముద్రంలో శుక్రవారం కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పర్యటించారు. ఇందులో భాగంగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ నేతృత్వంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ను హిందూపురం బిజెపి మాజీ పట్టణ అధ్యక్షుడు శంకర్ పూల బొకే అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ కస్టమ్స్ అండ్ ఎక్సైజ్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ (నాసిన్) నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సహకారం అందించి మద్దతుగా నిలబడడం తో అయన మంత్రి సీతారామన్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ శిక్షణా సంస్థ రాష్ట్రా అభివృద్ధికి ఉపాధికి ఎంతో సౌకర్యావంతంగా ఉంటుందని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి సీతారామన్ దూరదృష్టి, నిబద్ధతకు అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు ఇదే స్ఫూర్తిగా నిలవాలని కోరారు. అత్యంత వెనుకబడిన రాయలసీమ అభివృద్ధికి మరింత సహకారం అందించాలని కోరినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## కిశోర వికాసంపై ప్రత్యేక అవగాహన సదస్సులు



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల వ్యాప్తంగా ఐసిడియస్ ప్రాజెక్టు పరిధిలోని అన్ని సచివాలయాలలో కిషోరి వికాసం వేసవి సెలవులలో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించినట్లు సీడీపీఓ ఉమాశంకరమ్మ తెలియజేశారు. 11నుండి 18 సంవత్సరాల బాలికలకు ప్రతి మంగళ వారం, శుక్రవారం ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. కిషోరి బాలికలు సాధికారత వైపు పయనించేలా ప్రతివారం అవగాహన సదస్సులు నిర్వహిస్తామని తెలియజేశారు. మండలంలోని నాగులగుడ్డం అంగన్వాడీ సెంటర్ లో ఈ వారం థీమ్ యోగా, వ్యాయామాలు, క్రీడలు,విద్య గురించి వివరించామని తెలియజేశారు. చట్టాలు, హక్కులు, బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలు, వృత్తివిద్య, ఫోక్సో చట్టం, జీవనోపాది, డయల్ 100,1098,112, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ ధనలక్ష్మి,అంగన్వాడి కార్యకర్త జయలక్ష్మి, మహిళా పోలీస్,అంగన్వాడీ ఆయాలు , కిషోరి బాలికలు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్‌ను కలసిన బిజెపి కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్



మడకశిర మేజర్ న్యూస్: సత్యసాయి జిల్లా గోరంట్ల మండల పరిధిలోని పాలసముద్రం గ్రామంలో శుక్రవారం కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ విష్ణువర్ధన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ కేంద్ర మంత్రి సీతారామన్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. తొలుతగా నిర్మల సీతారామన్ కు ఆయన పుష్పగుచ్చం ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేషనల్ కస్టమ్స్ అండ్ ఎక్సైజ్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ (నాసిన్) నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సహకారం అందించి, మద్దతుగా నిలబడడం తో అయన మంత్రి సీతారామన్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ శిక్షణా సంస్థ రాష్ట్రా అభివృద్ధికి ఉపాధికి ఎంతో సౌకర్యావంతంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర మంత్రి సీతారామన్ దూరదృష్టి, నిబద్ధతకు అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన రాయలసీమ ప్రాంత అభివృద్ధికి మరింత సహకారం అందించాలని ఆయన కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ ను విన్నవించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం అసెంబ్లీ కన్వీనర్ నల్లపేట ఆదర్శ్ కుమార్, హిందూపురం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సరస్వతి,శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలను బహిష్కరిద్దాం - ఉప ఆరోగ్య విద్యాధికారి



రాయదుర్గం, మేజర్ న్యూస్: సాంప్రదాయం పేరుతో, మూఢ నమ్మకాల ఊబిలో చిక్కుకుని చదువుకునే వయసులో బాల్య వివాహాలు చేసి, ఏమీ తెలియని బాలికల జీవితాలు నాశనం చేయకూడదని తల్లిదండ్రులు అవగాహన పొంది బాల్య వివాహాలను బహిష్కరించాలని ఉపఆరోగ్య విద్యాధికారి కే.ఎల్. నారాయణ పిలుపునిచ్చారు. మండలంలోని కదరంపల్లి గ్రామంలో బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. బాల్య వివాహాలు చేసిన తల్లిదండ్రులపై పోలీసులకు సమాచారం ఇచ్చి, చట్టపరమైన చర్యలు తీసుకునేలా పిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు రామాంజి, సుజాత, ఆరోగ్య కార్యకర్త కొల్లమ్మ, అంగన్ వాడీ , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివ్యాంగుల ఇంటి వద్దకే రేషన్ పంపిణీ

అమరాపురం,మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నిద్రఘట్ట పంచాయతీ ఎర్రగుంటపల్లి గ్రామం షాప్ నంబర్ 34 రేషన్ షాపు డీలర్ శిల్ప శివలింగప్ప యాదవ్ దివ్యాంగురాలు నాగమ్మ హృదయ ఘాత అనారోగ్య బాధితుడు వన్నప్ప లకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన రేషన్ పంపిణీ విధానంలో భాగంగా వారికి ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలను శిరసా వహించి ప్రజలకు రేషన్ పంపిణీలో ఎలాంటి అవకాతవకలు లేకుండా సామరస్యంగా ప్రజలతో మమేకమై పంపిణీ చేయగలుగుతున్నామని హర్షం వ్యక్తం చేశారు. అలాగే లబ్ధిదారులైన వృద్ధులకు , బెడ్ పేషెంట్లకు ఇంటి దగ్గరికి వెళ్లి రేషన్ పంపిణీ చేస్తామని వారు ప్రకటనలో తెలిపారు.

## కేడిసిసి బ్యాంక్ చైర్మన్ కు అభినందనలు తెలిపిన రామలింగారెడ్డి



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : ఉమ్మడి కర్నూలు జిల్లా కేడీసీసీ బ్యాంకు చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి ప్రమాణ స్వీకారం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి , కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షులు తిక్కరెడ్డి , టీడీపీ రాష్ట్ర కార్యని ర్వాహక కార్యదర్శి (కోడుమూరు నియోజకవర్గ పరిశీలకుడు) కాటప్పగారి రామలింగారెడ్డి పాల్గొని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### భారత ఆర్మీ త్రివిధ దళాల పతాక నిధికి రూ.1,01,116/- విరాళాన్ని అందించిన

# అనంతపురము హరిశ్చంద్ర ఘాట్ అధ్యక్షులు

**అనంతపురము, మేజర్ న్యూస్:** ఆపరేషన్ సిందూర్ విజయ స్ఫూర్తి తో భారత ఆర్మీ త్రివిధ దళాల పతాక నిధికి రూ. 1,01,116/- రూపాయల విరాళాన్ని శుక్రవారం కోవూరు నగర్ లో ఉన్న జిల్లా సైనిక సంక్షేమ అధికారి కార్యాలయంలో అధికారి పి. తిమ్మప్ప కు అనంతపురము హరిశ్చంద్ర ఘాట్ అధ్యక్షులు తిరువీధుల జగదీష్, ట్రెజరర్ డి. సాయినాథ్ గుప్త విరాళపు చెక్కును అందించారు. ఆపరేషన్ సిందూర్ స్ఫూర్తి తో దేశ సరిహద్దులో ఎముకలు కొరికే చలిలో దేశ రక్షణ విధులు నిర్వహిస్తున్న సైనికులకు వెన్ను దన్నుగా మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం భారత ఆర్మీ త్రివిధ దళాల పతాక నిధికి రూ. 101116/- రూపాయల విరాళాన్ని స్థానిక గుత్తి రోడ్డులో ఉన్న అనంతపురము హరిశ్చంద్ర ఘాట్ అధ్యక్షులు తిరువీధుల జగదీష్, ట్రెజరర్ డి. సాయినాథ్ గుప్త తదితర దాతలు స్వచ్ఛందంగా విరాళాలు అందజేయడం అభినందనీయమని ఉమ్మడి జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి. తిమ్మప్ప ధన్యవాదాలు తెలిపారు. అలాగే భారత ఆర్మీ త్రివిధ దళాల పతాక నిధికి ఉదారంగా



విరాళాల్ని అందించాలని, ఉమ్మడి జిల్లాల దాతలకు జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి. తిమ్మప్ప విజ్ఞప్తి చేశారు. తమ విరాళాలకు ఆదాయపు పన్ను మినహాయింపు కూడా ఉంటుందని, త్రివిధ దళాల పతాక నిధికి విరాళాలు ఇవ్వాలనుకున్న దాతలు అనంతపురము కోవూరు నగర్ మూడవ క్రాస్ లో ఉన్న జిల్లా సైనిక సంక్షేమ అధికారి కార్యాలయం ( 08554 - 241146) లో సంప్రదించవచ్చని లేదా జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ అనంతపురము ఎస్ బీ ఐ సుభాష్ రోడ్ బ్రాంచ్ బ్యాంక్ అకౌంట్ నెంబర్ 62076956433 , ఐ ఎఫ్ ఎస్ సీ కోడ్ ఎస్ బీ ఐ ఎన్ 0021438 కు ఆన్లైన్ ద్వారా తమ విరాళాలను అందించవచ్చని ఉమ్మడి జిల్లాల సైనిక సంక్షేమ అధికారి పి. తిమ్మప్ప తెలిపారు.

## అంగన్వాడి పిలుస్తోంది రా!.




హిందూపురం మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని ఓల్డ్ హస్నాబాద్,న్యూ హస్నాబాద్, కరుణాపురం అంగనవాడి కేంద్రాలలో హిందూపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ శాంతి ఆదేశాల మేరకు ,సూపర్వైజర్ అనిత సూచనలతో జూన్ 1 నుండి 15 వ రకు అంగన్వాడీ పిలుస్తుంది కార్యక్రమాన్ని అంగన్వాడి కార్యకర్తలు లక్ష్మీనరసమ్మ ,రాజేశ్వరి, షాహిద, సుజాత ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు.సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో ఆటపాటలతో కూడిన ఆంగ్ల విద్యను బోధిస్తామని ,అంగన్వాడి కేంద్రంలో అందించే విద్య ప్రాథమిక పాఠశాలకు పునాదని ,అంగన్వాడి కేంద్రంలో మీ పిల్లలను చేర్పించాలని కోరారు. ప్రైవేట్ స్కూలు వద్దు ,అంగన్వాడి ముద్దు అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆయాలు అఫ్రీన్, శాలిని ,సల్మా ,షాహిన్ అంగన్వాడి కేంద్ర విద్యార్థులు, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకంపై కొరడా ఝుళిపిస్తున్న మున్సిపల్ అధికారులు

రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం మున్సిపాల్టీని ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దడంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని పలు దుకాణాలపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయడంతో పాటు 82 కేజీల ప్లాస్టిక్ ను మున్సిపల్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ తన సిబ్బందితో కలిసి పట్టణంలోని వినాయకసర్కిల్ లో ఉన్న కిరాణా షాపులు, బేకరీలు, తోపుడు బండ్లు, కూరగాయల మార్కెట్లోని వ్యాపారులను ఆకస్మికంగా తనిఖీ చేసినట్లు తెలిపారు. 120 మైక్రన్ల కంటే తక్కువ ఉన్న ప్లాస్టిక్ ను వినియోగిస్తున్న వ్యాపారులకు అపరాధ రుసుం విధించినట్లు తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించినా , తరచూ చేసే తనిఖీల్లో ప్లాస్టిక్ వినియోగిస్తున్నట్లు బహిర్గతం అయినా ఆపరాధ రుసుం విధిం చడంతో పాటు ట్రేడ్ లైసెన్స్ రద్దు చేస్తామని ఆయన హెచ్చరిం చారు. ప్రజలు, వ్యాపారులు సహకరించాలని ఆయన కోరారు.



## కిశోర వికాసం సమ్మర్ క్యాంపెయిన్



రాయదుర్గం, మేజర్ న్యూస్: మండలంలోని 74 ఉడేగోళం, ఆయతపల్లి గ్రామాల్లో శుక్రవారం కిశోరవికాసం సమ్మర్ క్యాంపెయిన్ నిర్వహించినట్లు ఐసీడీఎస్ సూపర్వైజర్ ఈశ్వరమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల్య వివాహాల వల్ల బాలికలకు కలిగే కష్టాలు, ఉన్నత విద్య, వ్యక్తిగత పరిశుభ్రత, వ్యాయామం గురించి వివరించినట్లు ఆమె తెలిపారు. అలాగే బాలికలు కూడా క్రీడలు, ఆటపాటల్లో రాణించాలని సూచించారు. బాలల హక్కులు, పోక్సో చట్టం, పరిసరాల పరిశుభ్రత గురించి విపులంగా తెలిపినట్లు ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల అంగన్ వాడీ కార్యకర్తలు లీల, భాగ్యమ్మ, అనిత, కాంచన, సావిత్రి, కిశోరబాలికలు, బాలింతలు, గర్భవతులు పాల్గొన్నారు.

## ఐఎంఏ, ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అనుబంధ ఆహార దినోత్సవం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో ఐఎంఏ భవనంలో ఐఎంఏ, ఐసిడిఎస్ వారి సహకారంతో అనుబంధ ఆహార దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మునిసిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్ మాట్లాడుతూ పిల్లలు సంపూర్ణ ఆరోగ్యముతో ఎదగడానికి మొదటి 6నెలలు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని, పిల్లలు 6 నెలలు వయస్సు దాటిన తరువాత తల్లి పాలతో పాటు ఇంటిలో వండిన అదనపు ఆహారము అందించడం చాలా ముఖ్యమని, మంచి పోషకాహారం ఉండే ఆహార పదార్థాలను తీసుకోవాలని తెలియజేశారు. అనంతరం పిల్లలకు అన్నప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు కేశవులు, సుప్రవీణ్, రామచంద్ర, వెంకటేశ్వర్లు, నరసింహ రావు, ఐసిడిఎస్ సీడీపీఓ శాంతి ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిందునగర్‌లో వరుస చోరీలు



పరిగి మేజర్ న్యూస్: కష్టపడ కుండానే భారీగా సంపాదించాలనే ఆశతో కేటుగాళ్లు మండలంలో రెచ్చిపోతున్నారు మండలంలోని కోడిగెనహళ్లి పంచాయతీ బిందునగర్ లో గురువారం రాత్రి సమయంలో 4 దుకాణల్లో సెట్టర్ పగలగొట్టి దుకాణంలో ఉన్న వస్తువులను తీసుకొని వెళ్ళిపోయారు. దుకాణదారులు పరిగి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు విచారిస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

# పారదర్శకంగా పోలీసుల బదిలీలు..

## – ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్ల బదిలీల కౌన్సిలింగ్



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ఐదేళ్లు పూర్తి చేసుకున్న వారికి స్థాన చలనం, జిల్లాలో ఒకే చోట ఐదేళ్లు పూర్తి చేసుకున్న పోలీస్ సిబ్బందిని పారదర్శకత, నిబంధనల ప్రకారం సీనియార్టీ ఆధారంగా వారు కోరుకున్న చోటుకే జిల్లా ఎస్పీ వి రత్న స్థాన చలనం చేశారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో 12, ఏ.ఎస్.ఐ లు, 18, మంది హెడ్ కానిస్టేబుళ్లు, 30,మంది కానిస్టేబుళ్లకు జిల్లా ఎస్పీ వి.రత్న కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహించి బదిలీ చేశారు. ఒకే పోలీస్ స్టేషన్లో ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సిబ్బంది జాబితాను సిద్ధం చేసి కౌన్సిలింగ్ కు పిలిచారు. ముందుగా ఐదేళ్లు పూర్తి చేసుకున్న సీనియార్టీ జాబితా తో పాటు ఖాళీలను ప్రొజెక్టర్‌పై ప్రదర్శించారు. జిల్లాలో ఉన్న సిబ్బంది ఖాళీలను అందులో చూపించారు. బదిలీల ప్రక్రియకు కొలమానమైన నిబంధనలు ఎస్పీ స్పష్టంగా సిబ్బందికి వివరించారు. అనంతరం సీనియార్టీ ప్రకారం నిబంధనలు అనుసరించి సిబ్బంది కోరుకున్న చోటుకి బదిలీ చేశారు. బదిలీల ప్రక్రియ పారదర్శకంగా జరగడంతో సిబ్బంది సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ బదిలీల కౌన్సిలింగ్ కార్యక్రమంలో ఏవో సుజాత, సూపర్డెంట్ మల్లికార్జున, ఎస్బి సిఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, ఆర్,ఐ మహేష్,, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించిన బిజెపి నాయకులు



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గ వ్యాప్తంగా వున్న ఆరు మండలాలలో కేజీబీవి పాఠశాలలకు మోడల్ స్కూల్స్ కు ప్రహరి గోడలు నిర్మించాలని బిజెపి నియోజకవర్గ అసెంబ్లీకో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మె ల్యే బండారు శ్రావణిశ్రీకి వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఆరు మండల కేంద్రాలలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలు, మోడల్ స్కూల్స్ కు ఎటువంటి ఆట స్థలాలు లేవని వెంటనే ఆట స్థలాలను కేటాయించాలని కోరారు. ఆట స్థలాల వలన పిల్లలు క్రీడలలో బాగా రాణిస్తారని అన్నారు. పుట్లూరు మండలంలో ఎంపీడీఓ ఆఫీస్ ఎదురుగా ఉన్న వీరబ్రహ్మేంద్రస్వామి గుడి స్థలం వీరబ్రహ్మేంద్ర స్వామి పేరు మీద రిజిస్టర్ చేయించాలని కోరారు. పుట్లూరు మండల కేంద్రంలోని ఒంటి వేపచెట్టు నుండి నారాయణరెడ్డిపల్లి, ఉచికారపల్లి వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. పుట్టుకతో వికలాంగత్వం ఏర్పడి రెండు కాళ్లు లేని అమరనాథ్ కు ట్రై మోటార్ సైకిల్ ప్రభుత్వం తరపున అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రామమోహన్, లోమడ రాము, మొద్దుగల్ల గంగాధర్, గురజాల రామ్ శేఖర్ రెడ్డి, బొంత రామాంజనేయరెడ్డి, తిరునగరి ఆంజనేయస్వామి బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# 9న ఐటిఐలో పీఎం నేషనల్ అప్రెంటిషిప్ మేళ

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఈనెల 9వ తేదీన అనంతపురం ఐటిఐ లో పీఎం నేషనల్ అప్రెంటిషిప్ మేళ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ రామమూర్తి తెలిపారు. ఈ మేళాకు ప్రభుత్వ, ప్రవేట్ ఐటిఐల్లో పాసైన విధ్యార్థులు హాజరై తమ 10వ తరగతి, ఐ.టి.ఐ మార్క్ మెమో, ఎన్ టి సి సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, ఫోటోలు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్సు ( లేదా) రేషన్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్, క్యాస్ట్ సర్టిఫికెట్ తో కలిపి మూడు సెట్లుతో హాజరై ఈ అవకాశాన్ని ప్రతి అభ్యర్థి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ మేళాకు వివిధ కంపెనీల యాజమాన్యం వారు వారికి సంబందించిన సంస్థలో సరిపోయే అభ్యర్థులకు అప్రెంటిషిప్, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారన్నారు. ఈ మేళాను విజయవంతం చేయాలని ప్రభుత్వ బాలుర ప్రిన్సిపాల్ సి. రామ మూర్తి కోరారు. ఈ మేళాకు ఐటిఐ పాసైన, ఫైనల్ ఇయర్ (2025) లో పరీక్షలు వ్రాసే వారు కూడా అర్హులే అని తెలిపారు.

# కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ దృష్టికి బాధితుల గోడు



ముదిగుబ్బ ,మేజర్ న్యూస్ : ముదిగుబ్బ పుట్టపర్తి జాతీయ రహదారి నిర్మాణం కారణంగా కోట్లాది రూపాయలు విలువైన భూములు కోల్పోతున్న రైతులకు తగు న్యాయమైన పరిహారం అందించేలా చర్యలు చేపట్టాలంటే కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ దృష్టికి సత్యసాయి జిల్లా బిజెపి అధ్యక్షులు జిఎం శేఖర్ ద్వారా వినతి పత్రం అందజేసినట్లు బిజెపి రాష్ట్ర అగ్రికల్చర్ రీసెర్చ్ కో కన్వీనర్ సోమల్ ప్రకాష్ నాయుడు తెలిపారు. శనివారం పెనుగొండ సమీపంలోని పాలసముద్రంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాసిన్ కేంద్ర పర్యటనకు విచ్చేసిన కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్కు బాధిత రైతుల గోడు తెలియపరచామని, తమకు జరిగిన అన్యాయం గురించి వివరించామని, ఈ మేరకు వినతి పత్రం అందజేయగా బాధితు రైతులకు న్యాయం జరిగేలా కేంద్రమంత్రి నితిన్ ఘట్కారితో సంప్రదించి చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు, పట్టణ శివారులో శనివారం చేపట్టిన జాతీయ రహదారి పనులను అడ్డుకోవడం జరిగిందన్నారు.

# చింతకుంట మధుపై దాడి అప్రజాస్వామికం

## – ఫిర్యాదు తీసుకునేందుకు ఎస్ఐ భయపడితే ఎలా? – నగర మేయర్ మహమ్మద్ వసీం



**అనంతపురం మేజర్ న్యూస్ :** జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి చింతకుంట మధు పై టీడీపీ నేతలు దాడి చేయడం అప్రజాస్వామికమని నగర మేయర్ మహమ్మద్ వసీం ఖండించారు. నగరంలోని 39వ డివిజన్ పరిధిలో వైసీపీ అధికార ప్రతినిధి చింతకుంట మధుపై శుక్రవారం టీడీపీ నేతలు దాడి చేశారు. విషయం తెలుసుకున్న మేయర్ మహమ్మద్ వసీం,వైసీపీ సీనియర్ నాయకులు అనంత చంద్రారెడ్డి, బాధితులు చింతకుంట మధుతోపాటు వైసీపీ నేతలతో కలసి వెళ్లి 4వ పోలీసు స్టేషన్ లో దాడి ఘటనపై పోలీసులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం విలేకరులతో మాట్లాడుతూ నగరంలోని 39వ డివిజన్ పరిధిలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో తనతో పాటు స్థానిక కార్పొరేటర్ కుమారుడైన చింతకుంట మధు పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారన్నారు. అయితే కార్యక్రమం.పూర్తి అయిన తర్వాత స్థానిక టీడీపీ నేతలు టీడీపీ పాలనలో వైసీపీ కార్పొరేటర్లు ఎలా అధికారిక కార్యక్రమాలలో పాల్గొంటారని సచివాలయ సిబ్బందిని దూషిస్తూ కార్పొరేటర్ కుమారుడైన చింతకుంట మధుపై మూకుమ్మడిగా దాడి చేయడం కూటమి పాలనలో అరాచకాలకు నిదర్శనం అన్నారు. దాడి ఘటన తర్వాత 4వ పోలీస్ స్టేషన్ సిఐ కి ఫోన్ చేస్తే తాను లీవ్ లో ఉన్నాను ఎస్ఐ ను కలవమన్నారని, ఎస్ఐకు ఫోన్ చేస్తే స్టేషన్ కు రమన్నారని తాము వెళ్తే భోజనం చేస్తున్నారన్నారు. 50నిమిషాలు గడిచినా ఎస్ఐ భోజనం చేస్తునే ఉన్నారని పిర్యాదు తీసుకునేందుకు భయపడే ఎస్ఐ ఇక ఉద్యోగం ఎందుకు చేయాలని ఆయన ప్రశ్నించారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో నగరం ప్రశాంతంగా ఉండేదని,అప్పటి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఏనాడు కబ్జాలు,దౌర్జన్యాలను ప్రోత్సహించలేదన్నారు. నేడు కూటమి పాలనలో నగరంలో అరచకాలు అధికమయ్యాయని గత మూడు రోజులుగా ప్రధాన పత్రికలలో వస్తున్న వార్తలే ఇందుకు నిదర్శనం అన్నారు.ఇటీవల తన ఛాంబర్ లోకి సైతం టీడీపీ నేతలు దౌర్జన్యంగా ప్రవేశిస్తే ఎస్పీ కి పిర్యాదు చేసినా పట్టించుకోలేదని,నాడు ఎస్పీ కఠినంగా వ్యవహరించి ఉంటే నేడు ఇలాంటి ఘటనలు జరిగి ఉండేవి కాదాన్నారు. చింతకుంట మధు పై దాడి చేసిన భాద్యులపై చర్యలు తీసుకోవాలని లేదంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

బాధితుడు చింతకుంట మధు మాట్లాడుతూ తన డివిజన్ పరిధిలో మొక్కలు నాటే కార్యక్రమంలో మేయర్ వసీం పాల్గొని వెళ్లిన తర్వాత స్థానిక టీడీపీ నేతలు మోహన్ కుమార్,అఖిల్,ఏ ఆర్ కానిస్టేబుల్ నరేంద్ర లతో పాటు 10 మంది వచ్చి మా ప్రభుత్వంలో మీరు ఎలా కార్యక్రమాలు చేస్తారని మూకుమ్మడిగా దాడి చేశారన్నారు. భాద్యులపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు పిర్యాదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్ర మాట్లాడుతూ నగరంలో గతంలో ఎందరో ఎమ్మెల్యేలుగా పనిచేసారని, ఏ ఎమ్మెల్యే కూడా ప్రస్తుత ఎమ్మెల్యే లాగా దాడులు, దౌర్జన్యాలను ప్రోత్సహించలేదన్నారు.అధికారిక కార్యక్రమంలో మేయర్ తోపాటు తన తల్లి అనారోగ్యం వల్ల ఆమె కుమారుడు పాల్గొంటే టీడీపీ నేతలు దాడికి పాల్పడ్డారన్నారు. కమిషనర్ సైతం కార్పొరేటర్లను పక్కన పెట్టి టీడీపీ నేతలతో అధికారిక కార్యక్రమాలు చేయించాలని చెపుతుండటం దురదృష్టకరమన్నారు. కూటమి ప్రభుత్వంలో దౌర్జన్యాలను ప్రజల పక్షాన వైసీపీ తరపున పోరాడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు,వైసీపీ నేతలు పాల్గొన్నారు.

# జేఎన్టీయూలో అపార్‌పై అవగాహన



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురంలో శుక్రవారం అప్పార్ ఐడి రూపకల్పనపై ఏపీ ఎస్‌సి హెచ్‌ఈ అండ్‌యు జి సి వారి సహకారంతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రవి పాండ్య రీజనల్ కోఆర్డినేటర్ (డిజిటల్ ఇండియా కార్పోరేషన్), నోడల్ ఆఫీసర్ ఎన్‌ఏడి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి అదార్ కార్డు ఎలా ఉపయోగపడుతుందో అలాగే ప్రతి విద్యార్థికి ఈ అప్పార్ ఐడి కూడా ఉపయోగపడుతుందని, విద్యార్థుల యొక్క సర్టిఫికేట్ మరియు మార్క్స్ మెమోస్ ను బద్రపరుచుకునేందుకు ఉపయోగపడుతుందని, ఇందులో ఎల్కేజీ నుండి పీజీ, పీహెచ్డీ వరకు విద్యార్థికి సంబంధిచిన అన్ని రకాల సర్టిఫికెట్లు, స్టడీ , ట్రాన్స్ ఫర్ సర్టిఫికేట్, మైగ్రేషన్ సర్టిఫికేట్, ప్రొవిజినల్ సర్టిఫికెట్స్ ఇలా మొదలగు ఎన్నో రకాల సర్టిఫికెట్లను బద్రపరచుకోవడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. రాయలసీమ రీజన్‌లో ఉన్న అన్ని విశ్వ విద్యాలయాల కో ఆర్డినేటర్లు, జేఎన్టీయూ అనంతపురం పరిధిలో ఉన్న ప్రవేటు కళాశాలల ప్రతినిధులు దాదాపుగా 120 మంది ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనీల్ కుమార్, ఏపీ ఎస్ సి హెచ్ ఈ స్టాఫ్, డాక్టర్ జి.డి. రాజేందర్, అకాడమిక్ ఆఫీసర్, డి ఈ ఆచార్య నాగ ప్రసాద్ నాయుడు, డైరెక్టర్ అఫ్ ఎవల్యువేసణ్, సి ఈ ఆచార్య ఎ.పి. శివ కుమార్ కంట్రోలర్ అఫ్ ఎగ్జామినేషన్, అడిసినల్ కంట్రోలర్స్ డాక్టర్ అంకారావు, డాక్టర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వేసవి శిక్షణ తరగతులు ముగింపు

## – పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతుల ప్రదానం – శిక్షణ ఇచ్చిన రిసోర్స్ పర్సన్‌లకు ఘనంగా సన్మానం



అనంతపురం మేజర్ న్యూస్ : జిల్లా కేంద్ర గ్రంథాలయంలో విద్యార్థినీ, విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక వేసవి శిక్షణ తరగతులు జిల్లా గ్రంథాలయ అధికారిని పి రమ అధ్యక్షతన శుక్రవారం ఘనంగా ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏప్రిల్ 28న ఈ వేసవి శిక్షణా తరగతులను జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ ప్రారంభించారని, దాదాపు 40 రోజుల పాటు విద్యార్థినీ, విద్యార్థులకు పర్సనాలిటీ డెవలప్మెంట్ పై డా. బృంద, శ్రీరాములు, మోటివేషన్ పై మహేష్ పుస్తకాలను చదివించి కథలను చదివించారని తెలిపారు. విద్యార్థులకు డ్రాయింగ్, పెయింటింగ్ పై వినోద్ కుమార్, ఇంగ్లీష్ గ్రామర్, జనరల్ నాలెడ్జ్ ను హరి, యోగాసనాలపై మాస్టర్ వెంకటేశప్ప, కరాటేను మాస్టర్ శ్రీనివాసులు, డాన్స్ ను రమేష్ కుమార్ లు దాదాపు 250 మంది విద్యార్థులు విద్యార్థులకు శిక్షణ ఇచ్చారని తెలిపారు. విద్యార్థులకు ప్రతిరోజు హరీష్ కుమార్ ఫౌండేషన్ సంస్థ ఇండియన్ ఎక్స్ప్రెస్ పత్రికలను అందించిందని తెలిపారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లను అతిథులు వెంకటేశప్ప, మల్లికార్జున, సూర్యనారాయణ, డాన్స్ మాస్టర్ రమేష్ ఎస్సార్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ , హరీష్ కుమార్ యాదవ్ ఫౌండేషన్ పంపిణీ చేశారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన రిసోర్స్ పర్సన్స్ ప్రతి ఒక్కరిని శాలువా తో సన్మానించి ఆత్మీయ సన్మాన జ్ఞాపికలను బహుకరించారు. విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప గ్రంథాలయ అధికారి కమ్మన్న, శ్రీరాములు రిటైర్డ్ టీచర్, హరి ఎక్సైజ్ డిపార్ట్మెంట్ రిటైర్డ్ డి.ఎస్.పి, రామలింగయ్య, సూర్యనారాయణ ,వెంకటేశప్ప, రమేష్ ఎస్ ఆర్ ఎడ్యుకేషన్ ట్రస్ట్, హరీష్ యాదవ్ ట్రస్ట్, కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మైనర్ బాలిక విషయంలో కూడా నీచ రాజకీయాలేనా?

**వైసీపీ నాయకులకు కనీసం ఇంకిత జ్ఞానం ఉందా?**
**మహిళల విషయంలోనైనా మీ వికృత రాజకీయాలు, రాతలు మానుకోండి..**



**రామగిరి మేజర్ న్యూస్:** వైసీపీ నాయకులు ఇప్పటి వరకు శవాలను అడ్డం పెట్టుకుని నీచ రాజకీయాలు చేశారనుకుంటే.. ఇప్పుడు అమాయక మైనర్ బాలిక విషయంలో కూడా వికృత రాజకీయాలు చేస్తున్నారంటూ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ధ్వజమెత్తారు. రామగిరి మండలంలోని కర్ణాటక సరిహద్దులో ఉన్న ఒక గ్రామంలో మైనర్ బాలికపై అఘాయిత్యం చేసిన సంఘటనలో టీడీపీ నేతలు ఉన్నారని.. వారిని పరిటాల సునీత వెనకేసుకొస్తున్నారంటూ ఒక దిన పత్రికలో వచ్చిన వార్త మీద తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరి ప్రోద్బలంతో ఇలాంటి వార్తలు రాస్తున్నారు.. కనీసం వివరణ తీసుకునే పద్ధతి లేదా అంటూ ప్రశ్నించారు. ఈ ఘటన తనకు తెలిసిన వెంటనే ఇందులో ఏ పార్టీ వారు ఉన్నా..ఏ కులం వారు ఉన్నా.. ఏ మతం వారు ఉన్నా... వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. మైనర్ బాలిక పట్ల ఇంత దారుణంగా వ్యవహరించిన వారిని ఎవరైనా వెనుకేసుకొస్తారా అంటూ నిలదీశారు. ఇలాంటి సంస్కార హీనమైన ఆరోపణలు మీ కరపత్రికలో ప్రచురిం చడం మానుకోవాలని మండిపడ్డారు. ప్రస్తుతం ఈ కేసులో నలుగుర్ని అరెస్ట్ చేస్తే.. అందులో ఇద్దరు వైసీపీకి చెందిన వారు ఉన్నారని.. దీనికేం సమాధానం చెబుతారని నిలదీశారు. మనుషుల చావులతో ఎలాగో రాజకీయాలు చేస్తున్నారు.. మీ కుట్ర, నీచ రాజకీయాలకు కనీసం అమాయక బాధిత బాలికలను, మహిళల్ని అయినా వాడుకోకుండా ఉండాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. ఈసంఘటనను జిల్లా ఎస్పీ కూడా సీరియస్ గా తీసుకుని నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సునీత కోరారు.

# మున్సిపల్ భూమిని హరితభూమిగా అభివృద్ధి చేస్తాం

**- హరీష్ బాబు.**



ధర్మవరం మేజర్ న్యూస్: మున్సిపాలిటీ భూములు స్థలాలు అన్యాక్రాంతం కాకుండా ఆ ప్రాంతంలో మొక్కలు నాటి హరిత భూమిగా అభివృద్ధి చెందేలా చడాల్సిన బాధ్యత పట్టణవాసులందరి పైన ఉందని మంత్రి కార్యాల ఇంచార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు. పట్టణంలోని రేగాటిపల్లి రోడ్ సమీపంలో ఉన్న రెవిన్యూ కాలనీ ప్రజలు తమ నివాస ప్రాంతానికి ఆనుకుని ఉన్న 91 సెంట్ల మున్సిపల్ భూమి అన్యాక్రాంతాన్ని గురవుతుండడంతో అక్కడ చెట్లను నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తో కలిసి మంత్రి కార్యాలయం ఇన్చార్జ్ హరీష్ బాబు స్వయంగా హాజరై మొక్కలను నాటారు. అనంతరం, అత్యవసర భద్రతా చర్యలుగా ఫెన్సింగ్ పనులను తక్షణమే ప్రారంభించి, ఆ భూమిని ఆక్రమణల నుండి రక్షించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. దీనితో పాటు, ఆ భూమిని హరితభూమిగా అభివృద్ధి చేసే దిశగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని కూడా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కార్యాలయ సిబ్బంది, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు కుంచపు నారప్ప, టిడిపి నాయకులు రాయపాటి శివానంద, వీర నారప్ప స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రిని కలిసిన రాష్ట్ర మంత్రులు, ఎంపీ





**గోరంట్ల, మేజర్ న్యూస్ :** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలంలోని పాలసముద్రం వద్ద గల నాసిన్ అకాడమీలో జరిగిన ప్రత్యేక కార్యక్రమాలు జాతీయ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ కు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖా మంత్రి ఎస్ సవిత, మరియు హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి.కె పార్థసారథి లు పాలసముద్రం గ్రామంలోని నాసిన్ అకాడమీలో మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులుమంత్రి పయ్యావుల కేశవ్ మరియు మంత్రి ఎస్ సవితమ్మలకు ఘనంగా సన్మానం చేశారు.

## కేంద్ర ఆర్థిక మంత్రిని కలిసిన జిఎం శేఖర్



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా పర్యటనలో భాగంగా గోరంట్ల మండలంలోని పాలసముద్రం క్రాస్ వద్ద గల నాసిన్ అకాడమీలో జరిగిన ప్రత్యేక కార్యక్రమాలలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కు బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ మర్యాద పూర్వకంగా కలిసారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డి, బీజేపీ మండల కన్వీనర్ బోయ లక్ష్మీ నారాయణ, బొట్టు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసిన బిజెపి జాతీయ కౌన్సిలింగ్ సభ్యులు సతీష్ కుమార్



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** సోమందేపల్లి మండలం వాగసము ద్రం లో నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, పరోక్ష పన్నులు, మాదక ద్రవ్యాల లో కార్పొరేట్ వ్యవహారాల మంత్రి నిర్మలా సీతారామన్ ను ధర్మవరం పట్టణానికి చెందిన బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబటి సతీష్ కుమార్, ధర్మవరం మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ అంబటి అరుణశ్రీ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పరోక్ష పనులు, మాదక ద్రవ్యాలు, ధర్మవరం తదితర సమస్యలు గూర్చి మంత్రి దృష్టికి తీసుకుని వచ్చారు. స్పందించడం మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో నా వంతుగా రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుతారని తెలిపారు.

## యోగా వలన మానసిక ప్రశాంతత, ఆరోగ్యం లభిస్తుంది

**- ఆర్గనైజర్ యోగ మాస్టర్ నరసింహులు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** యోగా వలన మానసిక ప్రశాంత తోపాటు చక్కటి ఆరోగ్యం లభిస్తుందని ఆర్గనైజర్ యోగ మాస్టర్ నరసింహులు తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర క్రీడా మైదానంలో యోగా శిక్షణ తరగతులకు వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. అనంతరం యోగ అభ్యసనలు శిక్షకులతో పాటు నిర్వహించారు. 10వ తేదీన ధర్మవరంలో నిర్వహించే యోగాంధ్ర -2025 కార్యక్రమానికి అందరూ పాల్గొనాలని, ముఖ్యఅతిథిగా కలెక్టర్ హాజరవుతున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాజుల సోమేశ్వర్ రెడ్డి , మున్సిపల్ సిబ్బంది పెనుబోలు విజయభాస్కర్ కట్టా రవి వివిధ ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, ప్రజలు, యోగ సాధకులు పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీక..బక్రీద్

**ప్రజలందరికీ అల్లాహ్ ఆశీస్సులుండాలి...**
**ముస్లిం సోదరులందరికీ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ...**



**రామగిరి మేజర్ న్యూస్:** త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పేర్కొన్నారు. పేదల పట్ల జాలి, దయ కలిగి ఉండడమే బక్రీద్ పండుగ ఇచ్చే సందేశమన్నారు. శనివారం బక్రీద్ నేపథ్యంలో ముస్లిం సోదరులందరికీ వారు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు బక్రీద్ పర్వదినం రోజున ఖుర్బానీ ఇచ్చే ముస్లింలకు ఎంతో పుణ్యఫలం లభిస్తుందన్నారు. ఈ పండుగ త్యాగనిరతికి ప్రతీక అని, ఇతరుల పట్ల ప్రతి ఒక్కరూ సోదరభావం చూపాలని పేర్కొన్నారు. త్యాగం మనిషిని ఉన్నతుడిని చేస్తుందని, మహనీయుడి త్యాగానికి గుర్తుగా ముస్లింలు బక్రీద్ పర్వదినాన్ని జరుపుకుంటారని పేర్కొన్నారు. దైవ ప్రసన్నం కోసం తనకిష్టమైన ఎలాంటి వస్తువునైనా త్యాగం చేయాలని 'ఖుర్బాని' సంప్రదాయం ప్రతి యేటా గుర్తు చేస్తుందని తెలిపారు. ప్రజలందరికీ అల్లాహ్ ఆశీస్సులు ఉండాలని ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆకాంక్షించారు.

## బక్రీద్ పండుగ ప్రశాంతంగా జరిగేలా చూడాలి.



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం రెవిన్యూ డివిజన్ పరిదిలో బక్రీదు పండుగ ప్రశాంతంగా జరిగేలా అధికారులు చూడాలని ఆర్డీఓ మహేశ్ సూచించారు. ఈ మేరకు శుక్రవారం ఆర్డీఓ ప్రభుత్వ శాఖల అధికారులతో బక్రీదు పండుగ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమావేశాన్ని ఆర్డీఓ నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ...పవిత్రమైన బక్రీదు నేపధ్యంలో పలు చోట్ల మసీదుల వద్ద సెక్యూరిటీ, వైద్య, నీటి వసతి, శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో రెవిన్యూ, పోలీసు, పశు సంవర్ధకశాఖ, నీటి సరఫరాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## మహిళ హాకీలో సత్యసాయి జిల్లా తొలి విజయం నమోదు

**-మొదటి లీక్ మ్యాచ్లో నంద్యాల పై 16 గోల్స్ తేడాతో గెలుపు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** హాకీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో భీమవరంలో జరుగుతున్న 15వ రాష్ట్ర స్థాయి మహిళ హాకీ టోర్నమెంట్లో సత్య సాయి జిల్లా జట్టు తన మొదటి లీగ్ మ్యాచ్లో నంద్యాల జిల్లా జట్టుపై 16 -0గోల్స్ తేడాతో గెలుపొందింది. జిల్లా జట్టు తన తదుపరి లీగ్ మ్యాచ్ లు నెల్లూరు జిల్లా, తిరుపతి జిల్లాలతో తలపడుతున్నదని భీమవరం నుండి మేనేజర్,అరవింద్ గౌడ్, కోచ్ మారుతి కుమార్ ఈ విషయాన్ని తెలియజేశా రు.గెలుపొందిన జిల్లా జట్టును హాకీ సత్యసాయి జిల్లా జనరల్ సెక్రెటరీ బంధనాథం సూర్యప్రకాష్, మరియు జిల్లా కార్యవర్గం అభినందనలు తెలియజేశారు.

## టిడిపి కార్యకర్త మృతి

**-నివాళులర్పించిన మంత్రి సవిత**



**రొద్దం, మేజర్ న్యూస్ :** మండలంలోని పెద్ద గువ్వల పల్లి గ్రామానికి చెందిన తెదేపా కార్యకర్త తిమ్మయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత అక్కడకు చేరుకొని భౌతికాయానికి పార్టీ జెండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాధవ నాయుడు, ఈ చిన్నప్పయ్య, చంద్రమౌళి, వెంకట్రాం రెడ్డి, నరహరి, వీరాంజనేయులు, చెన్నకేశవులు, అక్బర్, చిరంజీవి, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో ఉండి సేవలందిస్తా

**-మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గంగలకుంట కిష్ట**



**రాప్తాడు మేజర్ న్యూస్:** రాప్తాడు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గా గంగలకుంట కిష్ట శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబా బుకు ఎమ్మెల్యే పరిటాల సునీతకు, ఎంపీ పార్థసారధికి, పరిటాల శ్రీరామ్కు , రాప్తాడు మండల నాయకులకు కృతజ్ఞతలు తెలుపు కుంటున్నానని రైతులకు ఎల్లప్పుడూ అందు బాటులో ఉండి సేవలు అందిస్తానని అన్నారు

# ఆరుగురు విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డులు

అగళి మేజర్ న్యూస్:అగళి మండలంలో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదివి పబ్లిక్ పరీక్షలలో అత్యుత్తమ మార్కులు సాధించిన ఆరుగురు విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే షైనింగ్ స్టార్స్ అవార్డుకు ఎంపికైనట్లు మండల విద్యాధికారులు శ్రీనివాస్ భాస్కర్,చంద్రశేఖర్ నాయుడు తెలిపారు. ఈ నేపథ్యంలో మధుడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన ఓసి కులం శ్రీనివాస్ రెడ్డి గారి నేహా రెడ్డి, హెచ్. మనోజ్, బి సి –బి కులం వి. చందన, కుమారస్వామి గారి విశ్వనాథ్, ఎస్సీ కులం నరసాంబుధి గ్రామం నరసమ్మ రుద్రప్పల మనుమరాలు వై. నందు శ్రీ మరియు అగళి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన బీసీ హాస్టల్ విద్యార్థి ఎస్టి కులం



ఆర్. దీపక్ నాయక్ లు ఎంపికైనట్లు మండల విద్యాధికారులు తెలిపారు. ఈ విద్యార్థులకు 9వ తేదీ సోమవారం ఉదయం 9 గంటలకు కొత్తచెరువు లోని ధర్మవరం రోడ్డు టీటీడీ కళ్యాణమండపం లో వీరికి సర్టిఫికెట్,మెడల్ తో పాటు పారితోషకం నగదును ప్రధానం చేయనున్నట్లు వారు తెలిపారు. కావున విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలసి తమ ఆధార్ కార్డులు బ్యాంక్ పాస్ పుస్తకములతో పాటు తప్పకుండా హాజరు కావాలని మండల విద్యాధికారులు కోరారు.

## పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా సోలార్ సిస్టం ఏర్పాటు



కదిరి, మేజర్ న్యూస్ : రోజు రోజుకు పీఎం సూర్య ఘర్ పథకం ఆదరణ పొందుతోంది. కదిరి పట్టణంలో ఇప్పటివరకు 50 మందికి పైగా ఇళ్లపై సోలార్ సిస్టమ్స్ అమర్చడం జరిగిందని డివిజన్ ఏఈ చెన్నకేశవులు తెలిపారు. శుక్రవారం పట్టణంలో నివాసం ఉండే బత్తల వెంకటేశ్వర ప్రసాద్ 3 కె డబ్ల్యూ ఎస్ సోలార్ ప్లాంట్ వేసుకోవడం జరిగింది. ఇందులో భాగంగా సోలార్ ప్లాంట్ డివిజన్ ఏఈ చెన్నకేశవులు, లిఖిత్ కుమార్ రెడ్డి సందర్శించడం జరిగింది. సోలార్ వేసుకోవడం ద్వారా 25 ఏళ్ళు కరెంటు తొంభై శాతం తగ్గు తుంది. అన్ని అలాగే సబ్సిడీ 78000లు వస్తుంది అన్ని వినియోగదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వెండర్ ఎల్ఎస్ అల్లా బకాష్ , షాబాజ్, అయాజ్ పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న పూల శ్రీనివాసరెడ్డి



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ సమీపంలో హరినాథ్ రెడ్డి, సమరసింహారెడ్డి ల నూతన గృహప్రవేశ కార్యక్రమంలో శుక్రవారం వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకంఠ రెడ్డి, చిదానంద రెడ్డి, రామ్ దేశాయ్, నరేంద్ర, చంద్రమోహన్, శివశంకర్ రెడ్డి, రమణ , వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని సున్నంపల్లివారిపల్లికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మారేపల్లి శివారెడ్డి కుమారుడు సుదర్శన్ రెడ్డి వివాహ కార్యక్రమానికి శుక్రవారం కదిరి నియోజకవర్గ శాసన సభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం కొక్కంటి క్రాస్ లోని కొండా రమేష్ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి విచ్చేసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, మాజీ కన్వీనర్ శంకర్ నాయుడు, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు బాగేపల్లి చలపతి, తెలుగు యువత అధ్యక్షుడు కావిడి ప్రవీణ్ కుమార్, గేమేనాయక్ తాండ సర్పంచ్ భర్త ఉత్తన్న నాయక్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ సోంపాలెం నాగభూషణం, మాజీ సర్పంచ్ గోవిందు జనసేన మండల కన్వీనర్ కేవీ రమణ, రజక సాధికారత కమిటీ అధ్యక్షుడు మీ రాశి వేమ నారాయణ, క్లస్టర్ ఇంచార్జ్ పీజీ మల్లికార్జున, మాజీ ఎంపీటీసీ రమణయ్య, శ్రీధర్ రెడ్డి, జరిపిటి రవి, ఆంజనేయులు, కృష్ణమూర్తి ,అశ్వర్థ , పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేరుశనగ పంపిణీకి సిద్ధం

నల్లమాడ, మేజర్ న్యూస్ :ఖరీఫ్ సీజన్లో రైతన్నలకు వేరుశనగ సాగు చేయడానికి వేరుశనగ విత్తన కాయలు మండలంలోని 11 రైతు భరోసా కేంద్రాల్లో రైతుల పంపిణీ చేయడానికి విత్తన వేరుశనగ కాయలను సిద్ధంగా ఉన్నట్లు వ్యవసాయ శాఖ అధికారి శంకర్ నాయక్, రైతు భరోసా కేంద్రా ల సిబ్బంది తెలిపారు. మండలం లోని మొత్తం రైతులు 9,852 మంది పట్టా దారు పాస్ పుస్తకాలు రైతులు ఉన్నారు. వీరికి ఒక్కొక్క రైతుకు విస్తీర్ణం బట్టి మూడు బస్తాల వరకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం క్వింటా వేరుశనగ కాయలు ధర 9300 కాగా 40 శాతం రాయితీ ధర పోనూ మిగిలిన మొత్తం రైతు చెల్లించాల్సి ఉంటుంది. 30 కిలోల బస్తా ధర 2790 రూపాయలు కాగా 40 శాతం రాయితీ ఫోను 1674 ఒక బస్తా కు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఇప్పటివరకు 11 రైతు భరోసా కేంద్రాలకు కలిపి 1100 క్వింటాళ్ల వేరుశనగ రావడం జరిగిందని,మిగిలిన 2200 క్వింటాలు రావాల్సి ఉందని తెలిపారు. పూర్తి స్థాయిలో రైతు సేవా కేంద్రాలకు విత్తన కాయలు వచ్చిన వెంటనే ప్రభుత్వం నిర్ణయించిన తేదీల ప్రకారం విత్తన కాయలు పంపిణీ చేయనున్నట్లు వారు తెలిపారు. అందు కోసం రైతులు ఆయా రైతు భరోసా కేంద్రాల లో పుస్తకం ఆధార్ తీసుకెళ్లి తమ పేర్లు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




## బాపూజీ నగర్ లో మునిసిపల్ చైర్ పర్సన్ వార్డు పర్యటన



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు హిందూపురం పట్టణంలో బాపూజీ నగర్ నందు వార్డు పర్యటనలో మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాపూజీ నగర్ లో వీధి వీధి తిరిగి రోడ్లు, కాలువలు, శానిటేషన్, స్ట్రీట్ లైటింగ్, నీటి సమస్యలను పరిశీలించారు. త్వరలోనే క్రొత్త రోడ్లు, కాలువలు, స్ట్రీట్ లైటింగ్, మరియు నీటి సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తామని పేర్కొన్నారు. అలాగే అక్రమ కట్టడాలను తొలగిస్తే కాలువలోని సిల్ట్ ను తొలగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సతీష్ కుమార్, రాఘవేంద్ర, టీడీపీ పట్టణ అధ్యక్షుడు ప్రెస్ వెంకటేష్ టీడీపీ నాయకులు సుమో సీనా, నూరుల్లా, ప్రవీణ్, రాజు, రవి, మహేష్, చిరంజీవి, వెంకటేష్, రియాజ్, నాని, ఎమ్. ఈ. దస్తగిరి, ఎమ్.హెచ్.ఓ. శోభన్ రెడ్డి, ఏ.ఈ. జనార్ధన్, ఏ.సి.పి. చంద్రమ్మ, శానిటరీ ఇన్స్ పెక్టర్ లు శంకర్, నిజాముద్దీన్, బూత్ కన్వీనర్లు, సచివాలయం సిబ్బంది వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## పత్రా వాండ్లపల్లిలో పారిశుధ్య పనులు




నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పత్రవాండ్లపల్లి యం దు ఎంపీడీవో రఘు నాథ్ గుప్తా, సర్పంచ్ పంచరత్నమ్మ, ఈఓఆర్డి శకుంతల, కార్యదర్శి నరేష్ కుమార్ లు పారిశుధ్య కార్మికులతో కలిసి వీధి వీధి పరిశీలించారు. గ్రామస్తులతో కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనం తరం పత్రావాం డ్లపల్లి లో ఉన్న అపరి శుభ్రతను పారిశుద్ధ కార్మికుల ద్వారా తొలగించి ఫాగింగ్ నిర్వహించారు. వీధుల గుండా బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. పలువురు మాట్లా డుతూ వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత తోనే అనారోగ్యం చేకూరదని, మరుగు నీరు నిల్వ లేకుండా చూసుకో వాలని పరిశుభ్రత ధ్యేయంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికుల పాల్గొ న్నారు.

## ఎన్ఎంఎంఎస్ పరీక్షలో ఉత్తీర్ణత

### – మోదా ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభ





పరిగి మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా పరిగి మండలం మోద గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఎన్ఎంఎస్ఎస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించారు. ఎనిమిదో తరగతి చదువుతున్న కేసీ శిరీష, జి ఎస్ చిరై లు ఈ పరీక్షలో ప్రతిభ కనబరిచి స్కాలర్షిప్ కు ఎంపికయ్యారు. ఆయా విద్యార్థులకు ప్రతి ఏటా కేంద్ర ప్రభుత్వం నాలుగు సంవత్సరాల పాటు రూ 12 వేలు అందించనుంది. వీరి ఎంపిక పట్ల ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి, ఉపాధ్యాయులు రాజశేఖర్, కరణం గురు రాజారావు, రామారెడ్డి, మదన్ మోహన్ రెడ్డి, నారాయణస్వామి ఉపాధ్యాయు లు హర్షం వ్యక్తం చేశారు. ప్రతి ఏటా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఇలా ప్రతిభ కనబరిస్తున్నారని వారు పేర్కొన్నారు.

## నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్‌కు ఎంపికైన పులమతి ఉన్నత పాఠశాల విద్యార్థినులు





లేపాక్షి,మేజర్ న్యూస్ :లేపాక్షి మండలం పియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పులమతి విద్యార్థులు పూజారి భవ్యశ్రీ , అంకిత లు ఎన్ఎంఎంఎస్ కు ఎంపికయ్యారు. ఇద్దరు విద్యార్థులు స్కాలర్ షిప్ కు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీవి సుబ్బారావు, గ్రామ సర్పంచ్ అశ్వ ర్థనారాయణ, ఎస్ఎంసి చైర్మన్ నరసింహ మూర్తి పాఠశాల ఉపాధ్యా యులు, తల్లి దండ్రులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులకు పరీక్షపై అవగాహన కల్పించి ప్రోత్సహించిన సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు అశ్వర్థ నారాయణను, ప్రధానోపాధ్యాయులు అభినందించారు.

## ఇంటి వద్దకే రేషన్..

### – తహశీల్దార్ చేతుల మీదుగా అందజేత



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండలకేంద్రంలో విశ్వనాథం శెట్టి కు చెందిన రేషన్ బియ్యం సరుకులను తహసి ల్దార్ రవికుమార్ చేతుల మీదుగా ఇంటివద్దకే వెళ్లి లబ్ధిదారునికి అందజేశారు. అధికారులు తెలిపిన వివరాల మేరకు ప్రస్తుతం రాష్ట్ర ప్రభు త్వాదేశాలు మేరకు 15 రోజులు పాటు రేషన్ బియ్యం అందించడం జరుగు తుందని, ఇందులో భాగంగా వృద్ధులు, మంచానికి పరిమిత మైన వారికి స్టోర్ డీలర్ ఇంటి వద్దకే వెళ్లి వారి బయోమెట్రిక్ విధానం ద్వారా మంజూరు కాబడిన రేషన్ సరుకులు అందించడం జరుగుతుందన్నారు. లబ్ధిదారుడు విశ్వనాథ్ శెట్టి మాట్లాడుతూ ఇంటి వద్దకే రేషన్ విధానాన్ని ప్రవేశపెట్టిన కూటమి ప్రభుత్వానికి.అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. సివిల్ సప్లై డిటి వెంకట్ రెడ్డి, వీఆర్వో శ్రీనివాసులు, డీలర్ రూపేష్, కార్యాలయ సిబ్బంది పతి. పాల్గొన్నారు.

## వైసీపీ రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శిగా వెంకటరమణ నియామకం



నల్లమాడ, మేజర్ న్యూస్ :వైఎస్ఆర్సిపి పుట్టపర్తి నియోజకవర్గంలో వివిధ విభాగాలలో నూతనంగా పదవుల ఎంపిక చేయడం జరిగింది. అందులో భాగంగానే నల్లమాడ మండలంలో వైఎస్ ఆర్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం నిరంతరం కష్టపడి పని చేసిన వ్యక్తులను పార్టీ అధిష్టానం గుర్తించి వివిధ పదవులను నియమించడం జరిగింది. నల్లమాడ గ్రామానికి చెందిన పొరకల వెంకటరమణ గతంలో వైఎస్ఆర్సిపి పార్టీలో అనేక పదవులను నిర్వహించారు. పార్టీ అధిష్టానం రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శిగా ప్రస్తుతం నియమించింది. పార్టీ గెలుపు కోసం గ్రామాలలో నాయకులు కార్యకర్తలు కలిసి పార్టీ అభివృద్ధి కోసం ఎప్ప టికప్పుడు సమీక్షల నిర్వహించి పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేయడం జరిగింది. పొరకల వెంకటరమణ ను రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి గా నియమించడంతో అన్ని గ్రామాల నాయకులు కలిసి పూలమాలలు వేసి అభినందనలు తెలియజేస్తున్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభివృద్ధి గెలుపే ధ్యేయంగా కృషి చేస్తానని పేర్కొన్నారు.

# మార్కెట్ ఆదాయాన్ని పెంచండి

## - రైతులకు ఉపయోగపడే పనులు చేయండి - ఎంపీ పార్థసారథి



రాప్తాడు మేజర్ న్యూస్ : రాప్తాడు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న హిందూపురం ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ నూతన మార్కెట్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన కమిటీకి కొన్ని సూచనలు చేశారు. ఈ ప్రాంతంలో వ్యవసాయం ఎక్కువగా ఉందని ఇక్కడ మార్కెట్ ఆదాయాన్ని పెంచుకునే వనరులు కూడా ఎక్కువగా ఉన్నాయన్నారు. ఇలాంటి సమయంలో కమిటీ సభ్యులు దీనిపై దృష్టి సారించి మార్కెట్ వచ్చిన తర్వాత దానిని అభివృద్ధి చేసే విధంగా చూడాలన్నారు. తద్వారా వచ్చిన డబ్బును రైతులకు ఉపయోగించాలని సూచించారు. గత ఐదేళ్లలో రాక్షస పాలన సాగిందన్నారు. ఎక్కడ ప్రజలకు ఉపయోగపడే పని చేయకుండా దాడులు అరెస్టులతో రెచ్చిపోయారన్నారు. అందుకే వారిని ప్రజలు పక్కన పెట్టారన్నారు. వారు చేసిన పని వల్ల రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడిందని.. ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టుని త్వరలోనే పూర్తి చేసి అన్ని ప్రాంతాలకు మీరు తీసుకొస్తారన్నారు. ప్రస్తుతం పరిశ్రమలు కూడా ఎక్కువగా వస్తున్నాయని మన పిల్లలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందన్నారు.

# వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం



**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** వ్యవసాయ రంగంలో అధిక మోతాదు లో ఉపయోగించే ఎరువులు, పురుగు మందులకు స్వస్తి చెప్పి, పంటల సాగులో రైతులు వైవిధ్యతను ప్రోత్సహించాలని కృషి విజ్ఞాన కేంద్రం రెడ్డిపల్లి మరియు రేకులకుంట శాస్త్రవేత్తలు డాక్టర్ నారాయణ స్వామి, డాక్టర్ కిషోర్ రెడ్డి బుక్కపట్నం మండల రైతులకు వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం మన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశంలోని ఏడు వందల జిల్లాల్లో రెండు వేల కంటే ఎక్కువగా శాస్త్రీయ బృందాలు గ్రామాలలో పర్యటించి నూతన సాంకేతికత కేంద్ర రాష్ట్ర వ్యవసాయ పథకాల పై సమాచారం, నూతన పద్ధతులు, వంగడాల విషయాలు, డ్రోన్ స్ప్రేయింగ్ తదితర అంశాల పై పాల్గొంటున్నారని డాక్టర్ నారాయణ స్వామి తెలిపారు. పంటల సాగులో అనువైన విత్తనాలు, రకాలు వాతావరణ పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సలహాలు సూచనలు పాటించడం తక్కువ మందుల పిచికారీ తదితర అంశాలు అధిక దిగుబడుల పై ఆధార పడి ఉంటాయి అన్నారు. ప్రతి పంట సాగుకు ముందు పచ్చి రొట్ట ఎరువులు వేయడం ద్వారా భూసారం పెరుగుతుంది అని తెలియ జేశారు అనంతరం భూసార పరీక్ష పత్రాలను పంపిణీ చేశారు. అలాగే ఈ కార్యక్రమంలో భాగంగా రైతుల అభిప్రాయాలను వారు వ్యవసాయంలో ఎదుర్కొంటున్న సమస్యలను వాటి నివారణ చర్యల గురించి చర్చించారు. అలాగే వివిధ రంగాల్లో కేంద్ర ప్రభుత్వం వచ్చే సబ్సిడీ పథకాల గురించి వివరించారు, అలాగే విలువ ఆధారిత ఉత్పత్తుల గురించి వివరించారు, ఈ కార్యక్రమాన్ని మే 29 నుంచి జూన్ 12 వరకు గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో ప్రతి రోజు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ నారాయణ స్వామి ఈ కార్యక్రమంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, శాస్త్రవేత్తలు డాక్టర్ నారాయణ స్వామి, డాక్టర్ కిషోర్ రెడ్డి, బుక్కపట్నం మండల వ్యవసాయ అధికారి సతీష్, బుక్కపట్నం పశు వైద్య అధికారి డాక్టర్ ఉదయ్, యాదలంక పల్లి రైతు సేవ కేంద్రం అధికారులు, బాబూ, రజిత హాజరు అయ్యారు. యాధలంక పల్లి, గాసికవారి పల్లి గ్రామాలలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు.

## సత్య సాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులకు పదవుల కేటాయింపు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి ఆదేశాలతో డిసిసి అధ్యక్షులు యం హెచ్ ఇనయ్ తుల్లా సూచనల మేరకు కాంగ్రెస్ పార్టీ అసంఘటిత కార్మికుల రాష్ట్ర కార్యదర్శిగా బాసినేని ప్రభాకర్, అసంఘటిత కార్మికుల జిల్లా అధ్యక్షులుగా బ్యాల్లా కాటమయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షులుగా ఖా దా బకాష్ అప్రఫ్, అసంఘటిత కార్మికుల రాష్ట్ర అధ్యక్షులు కైపు వెంకట కృష్ణారెడ్డి, రాష్ట్ర మైనారిటీ డిపార్ట్మెంట్ అధ్యక్షులు యస్.దాదా గాంధీ నియమించడం జరిగింది. ఇదే సందర్భంగా నూతనంగా పదవులు పొందిన నాయకులకు డిసిసి అధ్యక్షులు యం.యచ్. ఇనాయతుల్లా చేతుల మీదుగా శుక్రవారము నియామకపు పత్రాలు అందజేశారు. ప్రభాకర్, కాటమయ్య, కుటాగుళ్ళ ఖదాబకాష్, అష్రఫ్, రాష్ట్ర అధిష్టానానికి, జిల్లా అధ్యక్షులు యం.యచ్.ఇనాయతుల్లా కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ హిందూపురం కోఆర్డినేటర్ యం.ఇ.కిఫాయతుల్లా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా ప్రజలకు డిసిసి అధ్యక్షులు యం.యచ్ ఇనాయతుల్లా బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం ఒక ప్రకటనలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి సత్య సాయి జిల్లా ప్రజలకు బక్రీద్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

### - నగర మేయర్ మహమ్మద్ వసీం



అనంతపురం, మేజర్ న్యూస్ : ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షణ చేయాలని నగర మేయర్ మహమ్మద్ వసీం సూచించారు. నగరంలోని 39వ డివిజన్ పరిధిలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో మేయర్ మహమ్మద్ వసీం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. భావితరాల మనుగడకు మొక్కలను నాటి పెంచాల్సిన అవసరం ఉన్నదని, పచ్చదనం పెంపొందించడంలో ప్రజలందరూ భాగస్వా ములు కావాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కమల్ భూషణ్,అనిల్ కుమార్ రెడ్డి, రహంతుల్లా,ఈఈ నరసింహులు, ఏఈ హరీష్ కుమార్, నాయకులు చింతకుంట మధు,రఫీ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు

## బక్రీద్ పర్వదినం వేళ పటిష్ట భద్రతా చర్యలు చేపట్టండి..

### - జిల్లా ఎస్పీ పి.జగదీష్



అనంతపురం మేజర్ న్యూస్ క్రైమ్ : బక్రీద్ పర్వదినాన్ని పురస్క రించుకుని జిల్లాలో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావుండకూడదన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రధాన మసీదులు, మదరసాలు, ఈద్గాల వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సున్నిత ప్రదేశాల్లో ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. బీట్లు, పెట్రోలింగ్ ముమ్మరం చేయా లన్నారు. అంతేకాకుండా... అన్ని మతాల వారితో పీస్ కమిటీ సమావేశాలు నిర్వహించి పండుగ ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవా లన్నారు. ఒకరి మనోభావాలు మరొకరు గౌరవించేలా పండుగ సందర్భంగా ఎలాంటి అపోహలకు తావివ్వొద్దని సూచిస్తూ ప్రజలకు తమ స్థాయిలో అవగాహన కల్పించేలా పీస్ కమిటీ సభ్యులకు విజ్ఞప్తి చేయాలన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా సామాజిక మాధ్యమాలపై ప్రత్యేక నిఘా ఉంచాల న్నారు. పండుగ సందర్భంగా ప్రజల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి. ప్రజలకు అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్‌ను సులభతరం చేయాలన్నారు.

**జిల్లాలోని ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు**

త్యాగానికి, సహనానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగను శాంతి సామరస్యాలు వెల్లివిరిసేలా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ జిల్లాలోని ముస్లింలకు జిల్లా ఎస్పీ పి.జగదీష్ బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# వాల్మీకి మహర్షి ధర్మబోధలు సమాజానికి మార్గదర్శకం

**-విగ్రహావిష్కరణ భూమి పూజలో హరీష్ బాబు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** వాల్మీకి మహర్షి ధర్మ బోధనలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయ ని ఆయన బోధనలకు గుర్తుగా విగ్రహావిష్కరణ చేయడం సంతోషకరమని మంత్రి కార్యాలయం జగదీష్ బాబు పేర్కొన్నారు. ధర్మవరం రూరల్ మండలంలోని మల్లాకాలువ గ్రామంలో శుక్రవారం వాల్మీకి మహర్షి విగ్రహ స్థాపనకు భూమి పూజ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వాల్మీకి మహర్షి జీవితం, ధర్మబోధ, సమాజ సేవపై హరీష్ బాబు తమ ప్రసంగంలో వివరించారు. అనంతరం హరీష్ బాబు గ్రామ సచివాలయాన్ని సందర్శించి అక్కడి ఉద్యోగులతో సమావేశమయ్యారు. గ్రామ ప్రజలకు సేవలందించడంలో పారదర్శకత మరియు సమయపాలన తప్పనిసరి అని సిబ్బందికి సూచించారు. ప్రజల అవసరాలకు అందుబాటులో ఉండాలని, సమస్యలు ఎదురైన వెంటనే పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని సలహా ఇచ్చారు. తదుపరి, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వేరుశెనగ విత్తనాల పంపిణీ పరిస్థితిని తెలుసుకున్నారు. విత్తనాల అందుబాటు, పంపిణీ విధానం, రైతులకు ఇవ్వాల్సిన సమాచారం వంటి అంశాలపై అధికారులతో చర్చించారు. రైతులకు విత్తనాలు సకాలంలో, సముచితంగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. రైతు బాగుంటేనే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు గొట్లూరు చంద్ర, పలువురు గ్రామ పెద్దలు, వాల్మీకి సోదరులు, బీజేపీ కార్యకర్తలు, స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ లలిత నాట్య కళానికేతన్ వార్షికోత్సవ వేడుకలు

**-సంస్కృతి సాంప్రదాయాల నాట్య కళలకు ప్రభుత్వ ప్రోత్సాహం**
**-మంత్రి నియోజకవర్గ ఇన్చార్జి హరీష్ బాబు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** సంస్కృతి సాంప్రదాయాలకు, కలలకు ప్రభుత్వం ప్రోత్సాహం కల్పిస్తుందని మంత్రి కార్యాలయం ఇన్చార్జి హరీష్ బాబు పేర్కొన్నారు. ధర్మవరం పట్టణంలోని పుణ్యక్షేత్రమైన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో శుక్రవారం శ్రీ లలిత నాట్య కళా నికేతన్ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలు నాట్య విద్యార్థులకు నిర్వహించిన 45 రోజుల వేసవి శిక్షణ శిబిర ముగింపు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ లలిత నాట్య కళా నికేతన్ అధినేత బాబు బాలాజీ దత్తలూరి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ భరత నాట్యంలాంటి ప్రాచీన భారతీయ నాట్య కళలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలు. ఇవి భవిష్యత్తు తరాలకూ మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. చిన్నారులు ఈ విద్యను నేర్చుకుంటూ, ప్రదర్శనలు ఇస్తున్న తీరు అద్భుతం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, బీజేపీ రూరల్ మండల అధ్యక్షుడు గొట్లూరు చంద్ర, చెన్నమ్మశెట్టి జగదీశ్, పోతుకుంట రాజు, జూటూరు వెంకటేష్, స్థానిక ప్రముఖులు, తల్లిదండ్రులు, నాట్యప్రేమికులు భారీగా పాల్గొన్నారు.

## విద్యార్థులు ఫెయిల్యూర్ కాదు.. కూటమి ప్రభుత్వం ఫెయిల్యూర్



**కొత్తచెరువు మేజర్ న్యూస్** రాష్ట్రంలో పదవ తరగతి పరీక్షా ఫలితాలలో విద్యార్థులు ఫెయిల్యూర్ కాలేదని కూటమి ప్రభుత్వం మాత్రమే ఫెయిల్యూర్ పాలన అందిస్తోందని వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడుపురుషోత్తం ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లం రాజేంద్రప్రసాద్, అమర్నాథ్ రెడ్డిలు విమర్శించారు. రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఈరోజు శ్రీ సత్యసాయి జిల్లా విద్యాశాఖ అధికారికి వైయస్సార్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షా ఫలితాలు ఏప్రిల్ 23వ తారీఖున విడుదల చేశారని గుర్తు చేస్తూ ఈ ఫలితాల్లో చాలామంది విద్యార్థులు ఫెయిల్ అవ్వడంతో పాటు మార్కులు కూడా తక్కువగా వచ్చాయని ఆత్మహత్య ప్రయత్నాలు చేసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయని తెలిపారు. తప్పులకు బాధ్యులైన విద్యాశాఖ మంత్రి లోకేష్ తో మొదలు అందరి పైన చర్యలు చేపట్టాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ చంద్రశేఖర్, ధర్మవరం నియోజకవర్గ అధ్యక్షులు పి.నరేష్ రెడ్డి, హిందూపురం నియోజకవర్గం జి.కదిరిషా, కదిరి నియోజవర్గ ప్రధాన కార్యదర్శి యం. బాబ్జాన్, సహాయ కార్యదర్శి గణేష్ రెడ్డి, కదిరి రూరల్ మండల అధ్యక్షులు ఎస్.ఫయాజ్, మడకశిర నియోజకవర్గ ఎస్.మంజునాథ్, విద్యార్థి విభాగ నాయకులు డి.శివకుమార్ కామరాజ్, సతీష్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

## బసవేశ్వరుని విగ్రహ ప్రతిష్టకు తరలిరండి

**నియోజకవర్గ వీరశైవ సంక్షేమ సమాజం**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోని విడపనకల్లు మండలం ఉండబండ గ్రామంలో జూన్ 8వ తేదీన బసవేశ్వరుని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి వీరశైవులు, బంధుమిత్రులు తరలి రావాలని నియోజకవర్గ వీరశైవ సంక్షేమ సమాజం ప్రతినిధులు పిలుపునిచ్చారు. శుక్రవారం విగ్రహ ప్రతిష్టకు సంబంధించి గవి మఠం ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవ రాజేంద్ర స్వాములతో కలిసి సంక్షేమ సమాజం ప్రతినిధులు స్థానిక గవి మఠం లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ జూన్ 7వ తేదీ ( శనివారం ) గవి మఠ సంస్థానం నుంచి 10 గంటలకు భారీ ఊరేగింపు ఉంటుందన్నారు. జూన్ 8వ తేదీ ( ఆదివారం) ఉదయం 7.05 గంటల నుంచి 8.10 లోపు బసవేశ్వరుని విగ్రహ ప్రతిష్ట జరుగునని చెప్పారు. ఈ కార్యక్రమానికి గవి మఠం సంస్థాన ఉత్తరాధికారి కరి బసవ రాజేంద్ర స్వామి, పాల్తూరు స్వామి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. తమ ఐక్యతను చాటి చెబుతూ నియోజకవర్గ వ్యాప్తంగా వీరశైవులు, పెద్దలు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున తరలివచ్చి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఉండబండ లింగాయత్, జంగమ సమాజం వారికి ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో హెచ్ బండి గౌడ, హెచ్. వీరభద్ర గౌడ్,టి. భరత్ కుమార్,వి. వినోద్ కుమార్,పి. మహేంద్ర, ఆర్ పి. వీరభద్ర గౌడ్, కె. ఎం వీరభద్ర స్వామి, ఎం. ప్రకాష్ గౌడ్,ఎం. గంగాధర్ స్వామి, రాకెట్ల వీరస్వామి, మోపిడి చంద్ర, పాటిల్ నిరంజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## కరాటేతోనే ఆత్మరక్షణ



**ధర్మవరం మేజర్ న్యూస్:**కరాటేతోనే ఆత్మరక్షణ ఉంటుందని కొత్తపేట బాలికల ఉన్నతపాఠశాల హెచ్ఎం మేరివరకుమారి, కరాటే మాస్టర్ ఇనాయత్ బాషా లు తెలిపారు.స్థానిక కొత్తపేట మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో మల్టిస్టార్ బుడోఖాన్ కరాటే అకాడమి కరాటే మాస్టర్ ఇనాయత్ భాష ఆధ్వర్యంలో శుక్రవారం బెల్టాడింగ్ ప్రదర్శన. ఈటెస్టులో షాహీన్, హనీష్, కార్తికేయ, యస్మిత్, అఖిల్ కుమార్, ఉదయ్, సాయిఈశ్వర్, ప్రణవ్, మహమ్మద్భజాలు ప్రతిభ కనబరిచారు. వీరికి హెచ్ఎంతోపాటు సీనియర్ కరాటే బెల్టర్స్ నవ్యశ్రీ, శ్రీనాథ్ నాయుడు, గంగాధర్, హర్షిని, ఇర్షాద్, మహిదర్లు సర్టిఫికెట్లు, ఎల్లో, ఆరంజ్, గ్రీన్, బ్లూబ్రౌన్ బెల్టు ప్రదానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... చదువుతోపాటు క్రీడా రంగంలో రాణించాలన్నారు.కరాటేతోఆత్మక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుంది.

## విద్యుత్ స్తంభాల నుంచి పొంచి ఉన్న ప్రమాదం

**- నూతన స్తంభాలు ఏర్పాటుకు టీడీపీ నాయకుల విజ్ఞప్తి**



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని 12వ వార్డు లోనికోటలో విద్యుత్ స్తంభాల వల్ల ప్రమాదం పొంచి ఉందని కావున ప్రమాదాలుజరగకనే స్తంభాలను మార్చాలని టీడీపీ పట్టణ అధ్యక్షుడు,ప్రధానకార్యదర్శులు పరిశేసుధాకర్, పురుషోత్తం గౌడ్లు ట్రాన్స్కో అధికారులకు విన్నవించారు. నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ ఆదేశాల మేరకు శుక్రవారం టీడీపీ నాయకులు, ట్రాన్స్కో సిబ్బందితో కలిసి వార్డులో ఉన్న విద్యుత్ స్తంభాలను పరిశీలించారు. ఈ స్తంభాలను వెంటనే మార్చాలని విన్నవించారు. అనంతరం వార్డులో ఎక్కడపడితే అక్కడ చెత్తను పడేశారని స్థానికులు తీవ్రఅసౌకర్యానికి కారణంగా మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ కు తెలియజేశారు. కమిషనర్ సానుకూలంగా స్పందించి సిబ్బందిని పంపించి చెత్తను తొలగించి శుభ్రం చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో 12వార్డు షామీర్ టీడీపీ ఇన్చార్జ్ పాల్గొన్నారు.

## ఘనంగా గాయత్రి మాత జయంతి వేడుకలు



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని బ్రాహ్మణవీధిలో గాయత్రీదేవి జయంతి వేడుకలను శుక్రవారం అర్చకులు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా అమ్మవారికి పట్టువస్త్రాలతో పాటు పంచలోహాలతో ఆలయం అలంకరణ, వివిధ ఆభరణాలు, పూలతో అలంకరించి పూజలు చేశారు.అనంతరం అభిషేకాలు, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. భారీ ఎత్తున భక్తులు పాల్గొ ని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## కౌలు రైతు సమస్యలు పరిష్కరించాలని11న చలో విజయవాడ

**జిల్లా వ్యాప్తంగా కౌలు రైతులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపు**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా కౌలు రైతుల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ జూన్ 11వ తేదీన చలో విజయవాడ కార్యక్రమాన్ని తలపెట్టినట్లు, కౌలు రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంగారెడ్డి, బాల రంగయ్య, జిల్లా నాయకులు పెద్ద ముష్టూర్ వెంకటేశులు పిలుపునిచ్చారు. శుక్రవారం ఉరవకొండలో జిల్లా కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో చలో విజయవాడ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ విజయవాడ వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద కౌలు రైతులు డిమాండ్లతో కూడిన తమ వ్యక్తిగత అర్జీలు ఇవ్వనున్నట్లు తెలిపారు. అన్నదాత సుఖీభవ రూ 20 వేలు ప్రతి కౌలు రైతుకు ఇవ్వాలన్నారు. యజమాని సంతకంతో ప్రమేయం లేకుండా గ్రామసభల ద్వారా కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వాస్తవ సాగుదారు పేరుతోనే ఈ క్రాప్ నమోదు చేయాలని, భూమి స్వభావంతో ఎలాంటి సంబంధం లేకుండా వేసిన ప్రతి పంటను ఈ క్రాఫ్ లో నమోదు చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. కౌలు రైతులు సాగుదారుల పంట రుణాలు రీ షెడ్యూల్ చేసి కొత్త పంట రుణాలు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు సురేష్, మండల నాయకులు సుంకన్న, ఆంజనేయులు, వస్నూరు స్వామి, ఎర్రి స్వామి, కౌలు రైతులు కుల్లాయప్ప, విజయ్, మారుతి, జయన్న, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## శింగనమలకు రెగ్యులర్ విద్యుత్ శాఖ ఏఈని నియమించండి



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండలంనకు విద్యుత్ శాఖ రెగ్యులర్ ఏఈ నియమించండని శింగనమల మండల ప్రజలు, రైతన్నలు కోరుతున్నారు.గత సంవత్సరం నుంచి కూడా విద్యుత్ శాఖకు రెగ్యులర్ ఏఈ లేక పోవడంతో మండల రైతన్నలు,ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయితే ప్రభుత్వం గతంలో విద్యుత్ శాఖకు ఇంఛార్జ్ ఏఈని నియమించిన ఆ అధికారిపై తీవ్ర అవినీతి ఆరోపణలు రావడంతో ఉన్నతాధికారులు ఆయనను సస్పెండ్ చేయడం జరిగింది.దీంతో కథ మళ్లీ మొదటకు వచ్చినట్లయింది. అయితే ఇక్కడ పూర్తిస్థాయిలో విద్యుత్ శాఖ ఏఈ లేకపోవడంతో శింగనమల మండలంలో ఎప్పుడు కరెంటు ఉంటుందో ఎప్పుడు కరెంటు పోతుందో తెలియని పరిస్థితి ఏర్పడుతోందని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఏదైనా విద్యుత్ సమస్య ఏర్పడితే మండల ప్రజలు,రైతన్నలు ఏవరిని అడగాలో కూడా అర్థంకానీ పరిస్థితి ఏర్పడుతోంది.ఇప్పటికైనా విద్యుత్ శాఖ జిల్లా ఉన్నతాధికారులు ,ప్రజా ప్రతినిధులు స్పందించి రెగ్యులర్ విద్యుత్ శాఖ ఏఈని నియమించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## క్రీడల ద్వారా ఐక్యత, నాయకత్వ లక్షణాలు



ముదిగుబ్బ ,మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఒడ్డు కింద తండా యువకులు గ్రామంలో క్రీడాభివృద్ధి కోసం క్రికెట్, వాలీబాల్ లలో శిక్షణ కోసం కావలసిన క్రీడా పరికరాలు కొనగో లుకు ఆర్థిక సహాయం చేయాలని కోరగా తెలుగుదేశం పార్టీ నాయకులు నరసింహ యాదవ్ పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా మానసిక శారీరక వికాసం, దయాపజయాలను ఒకే విధంగా స్వీకరించే విధానం, ఐక్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవచ్చుని, ప్రతి గ్రామంలోని యువత తమ అభి రుచి మేరకు క్రీడలలో ప్రావీణ్యం సాధించిన ఉద్యల భవిష్యత్తు పొందగలరని ఆయన ఆశ భావం వ్యక్తం చేశారు. యువత చెడు అలవాట్లకు గురికాకుండా క్రమ శిక్షణ నేర్పే క్రీడలను సాధన చేయాల న్నారు. భవిష్యత్తులో అభివృద్ధి, సామాజిక సేవలకు తన వంతు సాయం అందిస్తానని యువతకు ఆయన హామీ ఇచ్చారు.

## చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి



అనంతపురం, మేజర్ న్యూస్ : నగరంలోని రైల్వే స్టేషన్ లో రైలు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారిపడి వైయస్సార్ కడప జిల్లా ఎర్రగుంట్ల కు చెందిన సంజీవ రాయుడు అనే వృద్ధుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ సంఘటనకు సంబంధించి రైల్వే ఎస్సై వెంకటేష్ తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఎర్రగుంట్ల కు చెందిన సంజీవ రాయుడు స్థానిక హోటల్లో పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో గురువారం సాయంత్రం తన కుమారుడు మందలించడంతో మనస్థాపనతో మచిలీపట్నం ధర్మవరం రైలు ఎక్కి అనంతకు చేరుకున్నాడు. శుక్రవారం ఉదయం మాత్రలు మింగాలని భావించి రైల్వే స్టేషన్లో ఉన్న టాప్ వద్దకు వెళ్లాడు. దీంతో రైలు కదులుతున్న విషయాన్ని గమనించి రైలు ఎక్కేందుకు ప్రయత్నించాడు. ఒక్కసారిగా జారిపడటంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో జిఆర్పి పోలీసులు 108 సహాయంతో అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. అత్యవసర వైద్య విభాగంలో చికిత్స పొందుతూ అతని మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని మార్చురీలో భద్రపరిచారు.

## విద్యార్థులకు పఠన సామాగ్రి పంపిణీ



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో చైర్పర్సన్ డాక్టర్ ఎస్. నిర్మల మురళి ఆధ్వర్యంలో విద్యార్థులకు పఠన సామాగ్రి అందించారు. శు క్రవారం ఆదర్శనగర్ లోని పుట్టినిల్లు ఆశ్రమం వద్ద ఎంపిక చేసుకున్న విద్యార్థులకు విద్యాసామగ్రి తోపాటు స్నాక్స్ ఎనిమిది రకాల వస్తువులను అందించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ.. ట్రస్ట్ సభ్యులు భాగ్యలక్ష్మి, హరి కుమార్, వారి కుమారుడు కృష్ణ షిరిడి పదవ తరగతిలో 593 మార్కులు సాధించిన సందర్భంగా ఈ కార్యక్రమానికి సహకరించినట్లు తెలిపారు. విద్యార్థులకు పఠన సామాగ్రి అందించడం అభినందనీయమన్నారు. పాఠశాలలో ప్రారంభ సమయంలో విద్యార్థులకు పఠన సామగ్రి అందించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారని చెప్పారు. వీలున్న ప్రతి ఒక్కరు పాఠశాల ప్రారంభ దశలో విద్యార్థులకు ఏదో ఒక రూపంలో సహాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సుశీల, సురేష్ కుమార్, జయ లక్ష్మి నరసింహ రాజు, పావని, భవ్య శ్రీ, యశికా సాయి, లిఖిత్ కృష్ణ పాల్గొన్నారు.

# విద్యార్థినిని గర్భవతి చేసిన నిందితులను తక్షణం అరెస్టు చేయాలి

### – ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా రామగిరి మండలం ఏడుగుర్రాల పల్లికి చెందిన 14 ఏళ్ల దళిత విద్యార్థినిని దాదాపు 12 మంది యువకులు బలవంతంగా అత్యాచారం చేసి గర్భవతిని చేసిన దారుణ సంఘటనకు బాధ్యులైన నిందితులపై ఫోక్సో కేసు నమోదుచేసి, తక్షణం అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని మాదిగ ఉద్యోగుల సమాఖ్య (ఎంఈఎఫ్ )జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలో ఆయన ఎంఈఎఫ్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దోషులు ఎంతటి వారైనా, ఏ కులానికి చెందినా, ఏ పార్టీకి చెందినా వారిని పట్టుకొని కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ఆ బాలిక గర్భం దాల్చిన విషయం బయటికి పొక్కడంతో ఆమె తల్లిని, ఆ విద్యార్థినిని ఇద్దరినీ భయభ్రాంతులకు గురిచేసి, గర్భం దాల్చిన విషయాన్ని బయటకు చెబితే చంపేస్తామని బెదిరించి, కేసు పెట్టకుండా వారిని దాచిపెట్టడం ఘోరమన్నారు. ఇలాంటి కీచకులకు శిక్షలు పడకపోతే ఇలాంటి దుర్ఘటనలు మళ్లీమళ్లీ పునరావృతమై అనేకమంది నిరుపేద అమాయక దళిత విద్యార్థినులు తమ మానప్రాణాలను పోగొట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందన్నారు. ఇలాంటి దుర్ఘటనలను అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు కుల సంఘాలు వ్యతిరేకించాల్సిన అవసరం ఉందన్నారు. నిందితుల తరఫున న్యాయవాదులు ఎవరూ కేసును వాదించడానికి ముందుకు రాకూడదని న్యాయవాదులకు విజ్ఞప్తి చేశారు. ఈ దుర్ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లకు మెయిల్ ద్వారా ఫిర్యాదు చేశామన్నారు. ఈకార్యక్రమంలో ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్, గౌరవ సలహాదారులు సాకే పెద్దన్న, జిల్లా ఉపాధ్యక్షులు ఎగ్గిడి రామన్న, అనంతపురం నగర అధ్యక్షులు మీసాల నాగభూషణ, నగర ప్రధాన కార్యదర్శి కొడవండ్ల నారాయణస్వామి, నాయకులు రామ్మూర్తి, సంజప్ప, ఎంసీ నాగరాజు పాల్గొన్నారు.

## ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

### – పిడిఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేంద్ర ప్రసాద్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:గుంటూరు జిల్లా కేంద్రంగా ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థలను నడుపుతూ.. వాటికి అనుబంధంగా ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా విచ్చల విడిగా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి అక్రమ అడ్మిషన్లు చేసుకుంటున్న ఆక్స్‌ఫర్డ్ కళాశాల యజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని పి డీ ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేంద్ర ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థలు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నాయని, జిల్లా కేంద్రంలో కూడా ఏర్పాటు చేస్తామని చెప్పి అడ్మిషన్ చేయించుకుని అడ్మిషన్ చేయించుకున్న తర్వాత గుంటూరులో మా బ్రాంచ్ ఉందని చెప్పి మోసం చేస్తున్నారన్నారు. అనంతపురంలో ఆక్స్‌ఫర్డ్ విద్యా సంస్థలకు సంబంధించి ఆఫీస్ లేకపోయినా అడ్మిషన్లు చేసుకోవడానికి పర్మిషన్ లేకపోయినా ఇష్టానుసారంగా అడ్మిషన్లు చేస్తూ విద్యార్థులను తల్లిదండ్రులను మోసం చేస్తున్నారన్నారు. ఈ విషయాన్ని తల్లిదండ్రులు తప్పక తెలుసుకోవాలని, ఇలాంటి విద్యాసంస్థలలో అడ్మిషన్లు తీసుకోవద్దని తెలియజేశారు. మోసపూరితమైన అడ్మిషన్లు చేస్తున్న, ఆక్స్‌ఫర్డ్ విద్యా సంస్థల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు బనాయించాలని ఆ విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలని రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారులను కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

## వేదమంత్రోచ్చారణలతో వినాయకుని విగ్రహ ప్రతిష్ట



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నగరంలోని శ్రీ లలిత కళాపరిషత్ నందు ప్రథమ గణాధిపతి వినాయకుని విగ్రహ ప్రతిష్ట వేద మంత్రోచ్చారణలతో నిర్వహించారు. ఉదయం వేద పండితులు సత్యనారాయణ శర్మ ఆధర్వంలో శాంతి హోమం నవగ్రహోమాలు గణపతి హోమం లు వరప్రసాద్ దంపతులు నిర్వహించారు. వీటికి ముందుగా గణపతి విగ్రహానికి నవ రత్నాలు నవధాన్యాలు పంచ రత్నాలతో స్వామిని స్థాపన చేశారు. పూర్ణాహుతి అనంతరం. స్వామివారికి ప్రాణ ప్రతిష్ట చేశారు. స్వామికి ప్రీతి అయిన కుడుములతో హారాలు తో అలంకరించారు. మహా మంగళ హారతి అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో పరిషత్ కార్యదర్శి పద్మజ, రామ్ గోవిందు, రామిరెడ్డి, సుబ్బన్న, రామకృష్ణ, అస్సాం భాష శ్రీనివాసులు లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు తక్షణమే అన్నదాత సుఖీభవ సొమ్మును అందించాలి

### – రైతు సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి సి.మల్లికార్జున పిలుపు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:ఎన్నికల హామీ మేరకు కూటమి ప్రభుత్వం తక్షణమే రైతన్నల ఖాతాల్లోకి రైతులకు కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ క్రింద ప్రభుత్వం ప్రకటించిన రూ. 20 వేలు తక్షణమే రైతుల అకౌంట్లో జమ చేయాలని, 90% సబ్సిడీతో 5 ఎకరాలకు సరిపడు విత్తనాలు ఇవ్వాలని డిమాండ్లతో ఈనెల 9వ తారీఖున జిల్లా వ్యాప్తంగా మండల కార్యాలయం దగ్గర ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చెన్నప్ప యాదవ్ చిరుతల మల్లికార్జునలు సంయుక్తంగా శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. రైతులకు, కౌలు రైతులకు బ్యాంకులు పంట రుణాలు సాగుఖర్చులు అధికమవుతున్నందున స్కేలుఅప్ ఫైనాన్స్ ఏకరాకు రూ. 50 వేలు ప్రకారం ఇవ్వాలన్నారు. బంగారు పంట ఋణాలను వడ్డీ మాత్రమే కట్టించుకొని బ్యాంకర్లు రెన్యూవల్ చేయాలన్నారు.

## షైనింగ్ స్టార్ అవార్డుకు ఎంపికైన పీవీఎస్ విద్యార్థులు

### – చైర్మన్ పివిఎస్ నాయుడు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : విద్యార్థులు దాగి ఉన్న ప్రతిభను గుర్తించి వారిని మరింతగా ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన షైనింగ్ స్టార్ అవార్డుకు స్థానిక ప్రీవియస్ పాఠశాల లకు చెందిన గుప్తా రమ్యశ్రీ, వర్షిని ఎంపికైనట్లు పాఠశాల చైర్మన్ పీవీఎస్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు కు ఎంపికైన విద్యార్థులను ఆయన అభినందించారు. గత పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఆ ఫలితాలలో అత్యధిక మార్కులతో ప్రతిభ చాటిన విద్యా ర్థులను ఉన్నత చదువులకు మరిం తగా ప్రోత్సహించ దానికి ప్రభుత్వం ఈ అవార్డులను శనివారం ప్రకటించడం జరిగింది అన్నారు. ఈ అవార్డు లకి ఎంపికైన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం 20000 రూపాయల ప్రోత్సాహక బహుమ తి, సర్టిఫికెట్లు అంది వ్వడం జరుగుతుంది అన్నారు. ఈ అవార్డుకి ఎంపికైన విద్యార్థులకు సోమవారం కొత్తచె రువులో వీటిని అందివ్వడం జరుగు తుందన్నారు. ప్రతి మండలం నుండి ప్రతిభ చాటిన 6 మంది విద్యార్థులను ఈ పతనం కింద ఎంపిక చేయడం జరుగుతుందని మండల పరిధిలోని ఆరు మందికి ఈ అవార్డులు ఎంపిక చేయగా పీవీఎస్ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులకు, స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులకు, శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఒక విద్యార్థికి, శ్రీరామకృష్ణ విద్యాలయం చెందిన ఒక విద్యార్థికి అవార్డులు ప్రకటిం చడం జరిగిందన్నారు.

## బక్రీద్ పండగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోండి...సీఐ కౌలుట్లయ్య



శింగనమల,మేజర్ న్యూస్ : బక్రీద్ పండుగ నేడు అనగా శనివారం నిర్వహించుకునే ముస్లిం సోదరులందరూ ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగ వేడుకలు జరుపుకోవాలని శింగనమల సీఐ కౌలుట్లయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు పండుగకు శింగనమల, నార్పల, గార్లదిన్నె మూడు మండలాల్లో ఉన్న ప్రధాన మసీదులు, మదరసాలు, ఈద్గాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు.మత సామరస్యానికి ప్రతిగా నిలిచే ఈ బక్రీద్ పండుగను శాంతి సామరస్యాలు వెల్లివిరిసేలా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## వికసిత్ కృషి సంకల్ప అభియాన్

కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల పరిధిలోని పి నారాయణ పురం గ్రామం నందు భారతీయ నూనె గింజల పరిశోధనస్థానం, రాజేంద్రనగర్, హైదరాబాద్,ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం,రేకులకుంట,అనంతపురంప్రాంతీయ పరిశోధనా స్థానం,కదిరి కృషి విజ్ఞాన కేంద్రం,గరుడాపురం, కళ్యాణదుర్గం మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గ్రామ రైతుల ఉద్దేశించి కేంద్ర ప్రాయోజిత కార్యక్రమం వికసిత్ కృషి సంకల్ప అభియాన్ శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రైతుల నుద్దేశించి భారత నూనెగింజల పరిశోధనా స్థానం డైరక్టర్ డా,,మాతుర్,శాస్త్రవేత్తలు డా,,మంజునాథ్, సతీష్ లు ఆముదం పంటలో అధిక దిగుబడినిచ్చే కొత్త రకాలు, ఐసిహెచ్ 5, 66 మేలైన యాజమాన్య పద్ధతుల గురించీ వివరించారు. డాక్టర్లు విజయ శంకర్, వెంకటేష్, చెన్నారాయుడు రైతులను ఉద్దేశించి పలు సూచనలు తెలియజేస్తూ మేలైన మెట్టసేద్య పద్ధతులను రైతులకు తెలియచేసారు. తరువాత భారత నూనెగింజల పరిశోధనా స్థానం డైరక్టర్ డా,, మాతుర్,



చేతులమీదుగా పి. నారాయణపురం,కలగళ్ళ, ఇప్పేరు గ్రామ రైతులకు ఒక ఎకరాకు సరిపడా 4 కేజీల నూతన ఆముదం రకం ఐ సి హెచ్ -5 రకాన్ని ఉచితంగా రైతులకు అందచేసారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ హనుమంత రెడ్డి, మండల వ్యవసాయ అధికారి విజయకుమార్ రైతు సేవాకేంద్ర సిబ్బంది ప్రమోద్ సాయి, రాజకుమార్, భాస్కర్ నాయక్, శ్రీలతగ్రామ రైతులు పాల్గొన్నారు.